ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

సోమవారం 24-11-2025 పేజీలు : 12




## చెత్త తొలగింపు పనులలో నిర్లక్ష్యం తగదు

9 లో..

- నగర మేయర్ గుండు సుధారాణి
- 29 వ డివిజన్ లో శానిటేషన్ తనిఖీలు నిర్వహించిన మేయర్

# 'పంచాయతీ' ఎన్నికలకు ఏర్పాట్లు



**వరంగల్ నవంబర్ 23 :**

గ్రామపంచాయతీ ఎన్నికలకు అధికారయంత్రాంగం వేగంగా ఏర్పాట్లు చేస్తోంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు పంచాయతీ పోరులో కీలకఘట్టమైన రిజర్వేషన్ల ప్రక్రియను ఆదివారం పూర్తి చేశారు. జిల్లాలోని 318 గ్రామపంచాయతీల సర్పంచులు, 2,962 వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఖరారు చేశారు. కరీంనగర్, హుజూరాబాద్ డివిజన్ల పరిధిలోని సర్పంచులకు ఆర్డీవోలు, వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఎంపీడీవోలు పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక పంపించారు. త్వరలో ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన విడుదలవుతుందనే ప్రచారం జరుగుతుండడంతో పల్లెల్లో రాజకీయం వేడెక్కింది. రిజర్వేషన్లు అనుకూలంగా ఉన్న చోట నాయకులు పోటీకి సిద్ధమవుతుండగా అనుకూలంగా రిజర్వేషన్లు రానివారు ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో అవకాశం వస్తే పోటీ చేస్తే ఎలా ఉంటుందనే ఆలోచనలు చేస్తున్నారు. రిజర్వేషన్లు అనుకూలించని నాయకులు తమకు అనుకూలమైన వారిని బరిలో నిలిపి వారిని గెలిపించుకోవడం ద్వారా గ్రామాల్లో పట్టునిలుపుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం.

## మహిళ సంఘాల సభ్యులు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

- మహిళ సంఘాలకు రూ. 26కోట్ల వడ్డీ లేని రుణాలు
- మేడారం జాతర సమయంలో జాతీయ రహదారికి ఇరువైపులా ఫుడ్ కోర్ట్ దుకాణాలకు అనుమతి
- రాష్ట్ర పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క

మిగతా 8లో...




ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి): మహిళా సంఘాల సభ్యులకు ఇచ్చే రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, రూ.26 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను అందించడం జరుగుతుందని పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం మల్లంపల్లిమండల కేంద్రంలో మండలపరిధిలోని మహిళా సంఘాలకు మంత్రి సీతక్క జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి లతో కలిసి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.

### మహిళల అభివృద్ధి, సంక్షేమానికి

## రాష్ట్ర ప్రభుత్వం కృషి

ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్




**భీమదేవరపల్లి : నవంబర్ 23 ,(ప్రజా జ్యోతి) :** రాష్ట్రంలోని మహిళల అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

మిగతా 12లో...

# రిజర్వేషన్ ల కేటాయింపు లో దళితులకు తీవ్ర అన్యాయం

## దళిత సంఘం నాయకుడు వావిలాల జనార్ధన్



**ఏటూరు నాగారం నవంబర్ 23 ప్రజా జ్యోతి**

స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కేటాయింపు లో దళితులకు తీవ్ర%శీ%గా అన్యాయం జరిగిందినీ దళిత సంఘం నాయకుడు వావిలాల జనార్ధన్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఆదివారం పాత్రికేయుల సమావేశంలో బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్ధన్ మాట్లాడుతూ ఏటూరునాగారం మండలంలో స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు 6 గ్రామపంచాయతీలో వార్డ్ నెంబర్ ఒక్క ఎస్సీ రిజర్వేషన్ కూడా లేకపోవడం బాధాకరం అన్నారు. రామన్న గూడెం కి జనరల్ కేటాయించడం వెనుక అంతర్యం ఏమిటి అన్నారు. గతంలో కూడా జనరల్ గా రిజర్వేషన్ కేటాయింపు చేశారు. 3 సార్లు బీసీ ఇతర రిజర్వేషన్ లు కేటాయించారు. కానీ ఇప్పటివరకు ఎస్సీ రిజర్వేషన్ కేటాయించలేదన్నారు. రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్లు కేటాయించినప్పటికీ రామన్నగూడెం. ఏటూరు నాగారం గ్రామపంచాయతీలకు ఎస్సీ రిజర్వేషన్ రావాల్సి ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఎస్సీ దళితులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. 1957 ఎన్నికల ఎస్సీ రిజర్వేషన్ గ్రామపంచాయతీలో ఉండేది కాంగ్రెస్ పరిపాలనలో దళితులకు 6 గ్రామ పంచాయతీల దళితులకు అన్యాయం చేసినది కాంగ్రెస్ పార్టీ ఎన్నికల టైంలో కామారెడ్డి ఎస్సి డిక్లరేషన్ చేసినప్పుడు డిక్లరేషన్ లో ఉన్న రిజర్వేషన్ అమలు చేయలేదు కానీ స్థానిక ఎన్నికల్లో గ్రామపంచాయతీలో ఎస్సి వార్డ్ నెంబర్ రిజర్వేషన్ తీసేయడమనేది . దుర్మార్గమైన చర్య అన్నారు. గ్రామపంచాయతీలో ఎస్సీలు జనాభా ప్రాతిపాతికంగా ఎక్కువ శాతం ఉన్నా కూడా రిజర్వేషన్ ఇవ్వకపోవడం అనేది దుర్మార్గం అన్నారు. దళితులు కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఉండాలీనీ రాబోయే రోజుల్లో బిజెపి పార్టీ దళితులకు పెద్దపీట వేస్తామని తెలిపారు ఏటూరునాగారం మండలంలో దళితులందరూ ఒక తాటిపైకి రావాలని అన్నారు ఎస్సీకు రిజర్వేషన్ 2011 ప్రకారంగా తీయడం బీసీలకు 2024 లెక్కల రిజర్వేషన్ తీశారు కానీ 2024 లెక్కల ప్రకారం ఎస్సీ జనాభా కూడ పెరిగినారు ఈ గ్రామపంచాయతీలో కొండాయి షాపల్లి చిన్నబోయినపల్లి శివపురం చల్పక ముళ్ళకట్ట ఈ గ్రామ పంచాయతీలో దళితులు అందరూ ఏ ఎన్నికలు పెట్టిన కూడా ఒక్క ఓటు వేయద్దు అన్నారు

# ఘనంగా నిర్వహించిన శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలు

**వరంగల్ కలెక్టరేట్ 23(ప్రజా జ్యోతి) :**



భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన ఉత్సవాల ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడమైనది. ఆదివారం జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన భగవాన్ సత్యసాయి బాబా జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, సత్యసాయి ట్రస్ట్ భక్తులు, జిల్లా అధికారులు భక్తి శ్రద్ధలతో పూలమాలలు సమర్పించి ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవా స్ఫూర్తి, ఆయన బోధించిన మానవతా విలువలను స్మరించుకుంటూ జిల్లాలో విద్యార్థులను సన్మార్గంలో నడిపించుటకు స్ఫూర్తి అనే కార్యక్రమాన్ని రిటైర్డ్ ఉద్యోగస్తులు మరియు జిల్లా అధికారులు నిర్వహించడం జరుగుతుందని ఇందులో సత్యసాయి భగవాన్ ట్రస్ట్ సభ్యులు పాల్గొని పిల్లలకు సన్మార్గాన్ని బోధించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ని పురస్కరించుకొని సత్యసాయి ట్రస్ట్ వారు శ్రీ సత్య సాయి బాబా గురించి వారు చేసిన సేవలను 10 మందికి పంచే ప్రయత్నంలో భాగంగా ఆదివారం శత జయంతి ఉత్సవం వేదికగా మారినందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి డిఆర్ఓ విజయలక్ష్మి జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి డిపిఆర్ఓ ఆయుబ్ అలీ, స్పోర్ట్స్ అండ్ యూత్ ఆఫీసర్...సంబంధిత శాఖల జిల్లా అధికారులు కలెక్టరేట్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కొత్తూరు లో గులాబీ జెండా ఎగరడం ఖాయం

**మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్**

**కొత్తూరు లో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం**



**రాయపర్తి నవంబర్ 23 ప్రజా జ్యోతి**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కొత్తూరు గ్రామంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ అన్నారు. ఆదివారంవరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొత్తూరు' గ్రామంలోబీఆర్ఎస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించినారు. ఇందులో భాగంగా రాబోయే సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల ఎన్నికలలో మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలి అనీ నిర్ణయించారుఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామిస్థానిక నాయకులు అయిన దొమ్మటి సుభాష్, కందికట్ల స్వామి, చిప్ప శ్రీనివాస్, బిముని శ్రీనివాస్, చెట్టే గట్టుయ్య, కందికట్ల శ్రీనివాస్, భూపాల్, రమేష్, నారాయణ, యాకయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చక్రు తండాలో హై జెనిక్ వాటర్ క్యాన్ ల పంపిణి

## బిల్లా సుధీర్ రెడ్డి -శివాని చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్



**రాయపర్తి నవంబర్ 23, ప్రజా జ్యోతి**

పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకుబిల్లా శివాని రేడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో రాయపర్తి మండలం మైలారం గ్రామ శివారు చక్రు తండాలో హై జెనిక్ వాటర్ క్యాన్లను అందజేసిన ట్రస్ట్ చైర్మన్ , టి పి సి సి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రేడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, భూక్య సమ్మయ్య చిర్ర మల్లయ్య, ఉల్లెంగల నరసయ్య ,ఉల్లెంగల యాదగిరి, బీరం వెంకటరెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఐరెడ్డి ఎల్లారెడ్డి మాజీ సర్పంచ్ లేత ఆకుల సుమతి యాదవ రెడ్డి బండ యాదగిరి ,చిర్ర సామేలు గ్రామ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర శ్రీధర్ ,గుగులోతు వెంకన్న, లక్ పతి తండావాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ బిల్లా శివాని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రాయపర్తి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని చెప్పారు.

# ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

**వర్ధన్నపేట నవంబర్ 23, ప్రజా జ్యోతి**



మండల పరిధిలోని ఇల్లంద గ్రామంలో మహిళ సంఘాల ఆధ్వర్యంలో ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మహిళలకు చీరలను అందజేసిన మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్.ల ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి పేరుతో మహిళలలకు నాణ్యమైన చీరలు పంపిణీ చేస్తున్నామని, మంచి డిజైన్లతో చీరలు రూపొందించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎద్దు రాజేంద్రప్రసాద్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు గడ్డం సమ్మయ్య,సీసీ రమాదేవి,వివోఏలు తక్కళ్లపెల్లి పద్మ, కత్తి స్రవంతి, తక్కళ్లపెల్లి శోభ, ఆకుల స్రవంతి,రమ,రమ్య,వివో సంఘాల అధ్యక్షులు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను అభినందించిన అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు

**వరంగల్ కలెక్టరేట్ 23(ప్రజా జ్యోతి)**



వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సత్య శారదను మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే ను అందించిన అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు అండ్ జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్, అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర సంయుక్తంగా కలిసి అభినందనలు తెలిపారు ఇటీవల ఢిల్లీలో దక్షిణ భారతదేశంలో జల సంరక్షణ కేటగిరి 2. లో వరంగల్ జిల్లాకు మొదటి స్థానం దక్కిన నేపథ్యంలో కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

### మాధన్నపేట చెరువులో చేపపిల్లల విడుదల చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద

నర్సంపేట / నవంబర్ 23 (ప్రజా జ్యోతి):



నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలోని మాధన్నపేట చెరువులో చేప పిల్లలను ఆదివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద తో కలిసి శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డివిడుదల చేశారు. మొత్తం 6 లక్షల 81 వేల చేప పిల్లలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని పెద్ద చెరువైన మాధన్నపేట మత్స్య సహకార సంఘంలోని ప్రతీ సభ్యుడు చేపల పెంపకం లో నైపుణ్యం పెంపొందించుకొని ప్రైవేట్ వ్యక్తులకు చేపల ఉత్పత్తిని అప్పగించకుండా వారే నిర్వహించాలని కోరారు. మొత్తం 11 లక్షల 50 వేల విలువైన చేప పిల్లలు విడుదల చేసినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ఆర్థికాభివృద్ధిలో మత్స్యోత్పత్తి చాలా కీలక పాత్ర పోషిస్తుందని, ఈరోజు చేప పిల్లలను చెరువులో వదిలించడం ద్వారా స్థానిక మత్స్యకారుల ఆదాయం పెరగడమే కాకుండా, ప్రజలకు పోషకాహార భద్రతను కూడా మెరుగుపరచడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం చేపల పెంపకానికి అవసరమైన అన్ని రకాల సహాయాలు, ప్రోత్సాహకాలు అందిస్తోందని తెలిపారు.రైతులు, యువకులు, మహిళా సంఘాలు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని, ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ రాంరెడ్డి , మత్స్యశాఖ జిల్లా అధికారి శ్రీపతి ,మార్కెట్ చైర్మెన్ పాలాయి శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### సాయిబాబా దేవాలయంలో ఘనంగా సత్యసాయి 100 వ జయంతి ఉత్సవాలు

**ప్రత్యేక పూజలు, భారీగా తరలివచ్చిన భక్తులు**



ఏటూరునాగారం, నవంబరు 23 ప్రజా జ్యోతి

శిర్డీ సాయిబాబా దేవాలయంలో ఆదివారం శ్రీ సత్యసాయి వందవ జయంతి వేడుకలు ఆలయ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు.ముందుగా అయ్యప్ప గురు స్వామి వసంత రమేష్, కన్నె స్వాములచే జ్యోతి ప్రజ్వళన చేసి కేక్ కట్ చేశారు. కాగా అయ్యప్ప స్వాములు చేసిన భజనలు, భక్తి గీతాలతో దేవాలయ ప్రాంగణం భక్తి పారవశ్యంతో నిండుకుంది. అర్చకులు దీపక్ పాండ్యచే స్వామి వారికి అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలతో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అయ్యప్ప స్వాములకు, భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామీ ఆలయ చైర్మన్ బాలసాని గౌరిశంకర్, కమిటీ సభ్యులు కాత యాదగిరి, వెలగందుల మాధవ్ తో పాటు అయ్యప్ప స్వాములు చింత మైనర్ బాబు, జూపాక అర్జున్,మాదరి నర్సింగరావు, చంద కళ్యాణ్, బత్తుల సమ్మయ్య, ముక్కెర బిక్షపతి, మహిళా భక్తులు పాల్గొన్నారు.

# మహిళా ప్రగతితోనే తెలంగాణ ప్రగతి

**మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు కళ్యాణ లక్ష్మీ చెక్కులు అందించిన**

**ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జిల్లా కలెక్టర్ సత్యశారద**



నర్సంపేట/ నవంబర్ 23( ప్రజా జ్యోతి):

నర్సంపేట నియోజకవర్గం కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదతో కలిసి ఆదివారం ఇందిరా మహిళా శక్తి చీరలు, కళ్యాణ లక్ష్మీ చెక్కులు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు తమకు అనుభవం, నైపుణ్యం ఉన్న రంగాలను ఎంచుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తున్నామని అన్నారు.అదే విధంగా నియోజకవర్గంలోనిఅన్ని మండలాలకు చెందిన 317 మంది లబ్ధిదారులకు 3 కోట్ల 17 లక్షల విలువైన కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు అందించారు.కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ, రాష్ట్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన కోటి మహిళలు కోటీశ్వరులు లక్ష్యానికి ప్రతి మహిళా సంఘం ( ఎస్ హెచ్ జి ) భాగస్వామిగా మారాలని అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు గ్రామీణాభివృద్ధికి ఎంతో దోహదం చేస్తున్నాయని పేర్కొన్నారు. నర్సంపేట మండలంలో ఇప్పటికే పలు మహిళా సంఘాలు విశేష ఆర్థికాభివృద్ధి సాధించి విజయవంతమైన ఆదర్శంగా నిలిచాయి అని తెలిపారు. కొత్త ఆలోచనలు, వినూత్న వ్యాపార నమూనాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, అలాంటి ప్రతీ మంచి ప్రయత్నానికి తగిన సహాయాన్ని అందించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉంటుందని అన్నారు.అలాగే, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రంగంలో మహిళా సంఘాలు చూపుతున్న చొరవను ప్రశంసిస్తూ, ప్రస్తుతం ఒక మహిళా సంఘం మెగా టెక్స్టైల్ పార్క్‌కు ప్లాస్టిక్ వ్యర్థాల పంపిణీ చేస్తూ మంచి ఆదాయావకాశాలను సృష్టించుకున్న ఉదాహరణను వివరించారు. ఈ విధంగా ప్రతి గ్రామంలో మహిళా సంఘాలు స్థానిక వనరులను వినియోగించుకుని ఆదాయ వృద్ధికి దోహదపడాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ రాంరెడ్డి,ఏపీడీ రేణుకాదేవి, నర్సంపేట మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పాలాయి శ్రీనివాస్, పీఏసీఎస్ ఛైర్మన్ రమణా రెడ్డి, అన్ని మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులు గాలికి వదిలేసిన కాంట్రాక్టర్

**- పట్టించుకోని అధికార యంత్రాంగం**

**- ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెలుతున్న ప్రయాణికులు**

పర్వతగిరి, నవంబర్ 23 (ప్రజాజ్యోతి)

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని సోమారం చౌటపల్లి గ్రామాల మధ్య డబుల్ బెడ్ రూమ్ ల సమీపంలో నిర్మాణంలో వున్న కల్వర్ట్ పూర్తి కాక సగంలో ఆపేశారు. తుఫాన్ కారణంగా కల్వర్ట్ పై వేసిన కంకర కొట్టుకుపోయి మోరీలు తెలుతున్నాయి. ఈ రోడ్డు గుండా వివిధ గ్రామాల నుండి మండల కేంద్రానికి జిల్లా కేంద్రానికి మధ్య రోజు వందల కొద్దీ వాహనాలు రాకపోకలు జరుగుతాయి. ప్రమాదకరంగా మారింది. సంవత్సరకాలం గడిచిన కల్వర్ట్ పూర్తి కాక ప్రమాదకరంగా మారిన ఈ రోడ్డుపై కొందరు వాహనదారులు ప్రమాదానికి గురయ్యారు. కల్వర్ట్ పనులు త్వరితగిన పూర్తిచేసి తారు రోడ్డు నిర్మాణం చేసి ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు, మండల ప్రజలు కోరుచున్నారు.

**పాత రోడ్డు ఉన్నప్పుడే నయ్యం..**

రహదారి బాగు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. పాదచారులు, వాహనదారులు రాకపోకలు సాగించేందుకు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారు. అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తున్నామని వాహన చోదకులు వాపోతున్నారు. అస్తవ్యస్తంగా ఉన్న ఈ రాళ్లు, కంకర తేలిన రోడ్డుపై మండల కేంద్రానికి జిల్లా కేంద్రానికి ఎలా వెళ్లాలి అని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి గుండా అనేక గ్రామాలకు చెందిన ప్రజలు,



పాదచారులు, వాహనదారులు రాకపోకలు అనునిత్యం చేస్తుంటారు. రహదారి మరమ్మతు చేపట్టాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మాణ పనులు దగ్గరుండి పర్యవేక్షించాల్సిన సంబంధిత యంత్రాంగం కూడా చోద్యం చూస్తుండటం పట్ల తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నాణ్యత అంశంపై అధికారులను ప్రశ్నిస్తే గుత్తేదారులకే వత్తాసు పలుకుతున్నారని సామాజిక కార్యకర్తలు ఆరోపిస్తున్నారు.

**నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్ పై వేటు వేయాలి**

పాత బ్రిడ్జిని తొలగించి కొత్తగా నిర్మించాల్సిన బ్రిడ్జికి మోరీలు వేసి నాణ్యతలేని నిర్మాణంతో పనులు మొదలుపెట్టి 8 నెలలు గడిచినప్పటికీ రోడ్డుపై కంకర బోసి వదిలేసిన కాంట్రాక్టర్ ని బ్లాక్ లిస్టులో పెట్టి మరొకచోట కాంట్రాక్ట్ పద్ధతులు అప్పగించకుండా నిలిపివేయాలని మండల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీతో మహిళలకు ఆత్మగౌరవం

పర్వతగిరి, నవంబర్ 23 (ప్రజాజ్యోతి)



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో మహిళల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తోందని కల్లెడ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ముదురకోల రమేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీర అందించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామంలో చీరల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశామని అన్నారు .రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర వాటిని ప్రభుత్వం మహిళల పేరుతోనే మంజూరు చేస్తోందని, మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తోందని అన్నారు. అర్హులైన వారందరికీ చీరలు పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బోశెట్టి రజిత,మెడగాని స్వప్న, పేరాల రజిత, సిసి దేవేంద్ర, వివోఏ, తక్కలపల్లి శ్రీనివాస్, మహేశ్వరి,సూజాత మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాసాడి రాజేశ్వరరావు,వడ్లకొండ రమేష్, నీలం శ్రీనివాస్,జిల్లా కుమార్ ,వడ్లకొండ ప్రసాద్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఇందిరమ్మ ఇండ్లు

**దశాబ్ద కాలంగా నిరీక్షించిన నెరవేరని కల.**

**నేడు ప్రజాపాలనలో ఇందిరమ్మ ప్రభుత్వంలో నిరుపేదల సొంతింటి నెరవేర్చిన కల**




**చెన్నారావుపేట నవంబర్ 23 ( ప్రజాజ్యోతి)**

చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామంలో ఏదగిరి ఉమా – లక్ష్మినారాయణ అనే లబ్ధిదారులు చెన్నారావుపేట మండలలో కేంద్రంలో మొట్టమొదటి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేయగా గృహప్రవేశానికి ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి లబ్దిదారుని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అడగకముందే మాకు గూడు అందించినందుకు సంతోషంగా ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవరెడ్డి కి మీరు మా పేద ప్రజలకు దొరకడం అదృష్టం అని ఆనందాన్ని వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లతో పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని అన్నారు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసి గృహప్రవేశం చేసిన లబ్ధిదారులను ఏమ్మెల్యే శ్రీ దొంతి మాధవరెడ్డి శాలువా కప్పి ఘణంగా సన్మానించారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిద్దన రమేష్,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి,మాజీ ఎంపీపీ కేతిరి వీరారెడ్డి,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి,మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు,మాజీ సర్పంచ్ మందాటి కుమారస్వామి,మాజీ సొసైటీ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య,బొంత రాజు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలుగోయ అశోక్, వెనుకతల ఇంద్రయ్య,ఇందూరి రాజు,అజ్మీర శ్రీను, ముదిగొండ బాబు,తాళ్లపెల్లి స్వామి,నరిగే చిన్న కొమురయ్య, ముదిగొండ కుమారస్వామి, నమిండ్ల నర్సయ్య,నియోజకవర్గ నాయకులు,మండల నాయకులు,కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సర్వేనెంబర్ 356 గల పంట భూములకి పట్టాలు , పాస్ బుక్స్ రైతులకు అందించాలి

**ఎం సిపిఐయు పార్టీ చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్**

**చెన్నారావుపేట నవంబర్ 23 ( ప్రజా జ్యోతి)**

చెన్నారావుపేట మండల కేంద్రంలో (భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఐక్య ) ఎం సిపిఐ యూ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది అనంతరం జన్ను రమేశ్ పాల్గొని మాట్లాడుతూ చెన్నారావుపేట , ఖాదర్ పేరు , జోజిపేట , గ్రామాలలో ఉన్న 356 సర్వేనెంబర్ గల అసైన్మెంట్ భూములకు పట్టాలు చేసి పాస్ బుక్స్ రైతులకు అందించాలని అన్నారు 1971 సంవత్సరంలో అప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ క్షేత్రములు ఏర్పాటు చేసి ఒక్కో రైతుకి నాలుగెకరాల 13 గుంటల వ్యవసాయ భూమి ఇచ్చి బావులు తవ్వించి వ్యవసాయం చేసుకొనుటకు ఎద్దుల బండి రైతులకు ఇచ్చినారు , మరియు నివాసం ఉండుటకు ఇల్లు నిర్మాణం చేసి ఇచ్చారు 1979 80 సంవత్సరంలో రైతు పాస్ పుస్తకములు మంజూరు చేశారు ఆనాటి నుండి రైతులు వ్యవసాయం సేద్యం చేసుకుంటూ జీవన ఉపాధి కొనసాగిస్తున్నారు గత 50 సంవత్సరాల నుండి రైతులు వ్యవసాయ భూమి సేద్యం చేసుకుంటూ ఉన్నారు 2001లో అసైన్మెంట్ కమిటీ ద్వారా ఆమోదించిన వందలాది ఎకరాల భూమి రైతులందరికీ లావుని పట్టాదార్ పాస్ పుస్తకములు మంజూరు చేసినారు ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి వచ్చే రుణాలు, బ్యాంకు రుణాలు, రుణమాఫీ, సహకార సంఘాల నుంచి వచ్చే రుణాలు రైతులకు అందడం




లేదని వీటికి పట్టాలు పట్టా పాస్ బుక్కులు లేవ్వని బ్యాంకులో నుంచి సహకార సంఘాల నుంచి ఎలాంటి రుణాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు గత 50 సంవత్సరాల నుండి ప్రభుత్వాలు మారుతున్నాయి ప్రజా ప్రతి నిధులు,అధికారులు మారుతున్నారు కానీ ఇప్పటివరకు రైతులకు పట్టాలు చేయడం లేదు ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే భూభారతి ద్వారా 356 సర్వేనెంబర్ గల రైతుల పంట భూములకు పట్టాలు పాస్ బుక్స్ రైతులకు అందించాలి అన్నారు ఈ కార్యక్రమంలో కోరేమియా అబ్బదాసి అశోక్ , మొర్రి శ్రీను రాజిరెడ్డి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు

## శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజల పైన ఉంటాయి.



**చెన్నారావుపేట నవంబర్ 23 (ప్రజా జ్యోతి)**

కంఠమహేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజల పైన ఎల్లప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అన్నారు..శ్రీ కంఠమహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే దొంతి చెన్నరావుపేట మండలం కోనాపురం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ కంఠమహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి హాజరై విగ్రహ పునః ప్రతిష్టాపన పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు ..ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల పైన కంఠమహేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు ..గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు ..ఈ కార్యక్రమంలో వీరి వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షులు జిల్లా కార్యదర్శి మాజీ ఎంపీపీ వర్కింగ్ ప్రెసిడెంట్లు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మండల కమిటీ నాయకులు మాజీ ప్రజాప్రతినిదులు ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

## మండలంలో జోరుగా సాగుతున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాలు



**పర్వతగిరి, నవంబర్ 23 (ప్రజాజ్యోతి)**

పర్వతగిరి మండల కేంద్రంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కె. ఆర్. నాగరాజు సారధ్యంలో ప్రతి ఆడపడుచుకు ఇందిరమ్మ చీరలు అంధించి వారి ఆత్మగౌరవాన్ని పెంచే విధంగ ప్రజాప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఉచిత బస్సు, మహిళా సంఘాల బలోపేతం కోసం వడ్డీ లేని రుణాలు ఇస్తు మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని తెలిపారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణ మంజురు, రేషన్ కార్డ్ మహిళ పెరుతోనే ప్రజా ప్రభుత్వం ఇవ్వడం మహిళల గౌరవం పెంచడానికి నిదర్శనం అని అన్నారు.గత పాలకులు మహిళా సంఘాలను, మహిళలను అవమానపరిచే విధంగా గత పాలకులు పనిచేశారని, ఈ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యం నవనిర్మాణ దశగా మహిళా సంఘాలు, మహిళ తల్లులు ఈ ప్రాంత బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. మండలంలోని 33 గ్రామాల్లో అన్ని మహిళా సంఘాలకు, మహిళలందరికి కూడా ఇందిరమ్మ చీరలు పంపిని కార్యక్రమము మహిళా సంఘాల నాయకులు, వివిధ హోదాలో పనిచేస్తున్న అధికారులు, మా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా మా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి టౌన్ అధ్యక్షులు కుసం రామచందర్,మాజీ ఎంపీటీసీ బోట్ల మహేంద్ర,దేవస్థాన డెరెక్టర్ దారం పూర్ణచందర్, సీనియర్ నాయకులు సునీల్ రావు, మల్లికార్జున్,జంగ సాంబయ్య, కంటెం సుధాకర్ యాకూబ్ పాషా,అజయ్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పర్వతగిరి, నవంబర్ 23 (ప్రజాజ్యోతి)**

పర్వతగిరి మండలం శ్రీనగర్ గ్రామానికి చెందిన మందపురం ప్రభాకర్ గౌడ్ పద్మ దంపతుల కుమారుడు సందీప్ అక్షయ ల వివాహ మహోత్సవ వేడుకలు యంఎస్ ఫంక్షన్ హాల్ కొంకపాక ఎక్స్ రోడ్ లో నిర్వహించగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మనోజ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, కరిమిళ్ల దుర్గారావు, బోయినపెల్లి స్వామి రావు, కొందటి కుమార్ రావు, మండల, గ్రామ నాయకులు, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళకు గౌరవం దక్కాలనే ఆలోచనతో ఇందిరమ్మ పేరుతో ఆడబిడ్డలకు చీరలు పంపిణీ



**పర్వతగిరి, నవంబర్ 23 (ప్రజాజ్యోతి)**

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం దౌలత్ నగర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిర మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐనవోలు దేవస్థాన డైరెక్టర్ బందెల వెంకన్న హాజరై మహిళలకు స్వయంగా చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్థితి బలపడాలని వారి కుటుంబాలు అభివృద్ధి చెందాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రతి మహిళకు గౌరవం దక్కాలనే ఆలోచనతో ఇందిరమ్మ చీరల పేరుతో ఆడబిడ్డలకు చీరలు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి ఎర్రభోయిన సాంబరాజు యాదవ్ ,దౌలత్ నగర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తుల వెంకన్న (పెద్ద), గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కత్తుల శ్రీశైలం,కిసాన్ సెల్ జిల్లా నాయకులు ఆడెపు కుమారస్వామి, మండల మాజీ అధ్యక్షులు అబ్రపురి వెంకటేశ్వర్లు, ధోనికి కొమురయ్య , గట్టిగొర్ల సాయిలు.మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ఎస్పి సంకీర్త్

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 23 (ప్రజాజ్యోతి)**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆదివారం రోజున నూతన ఎస్పీగా సిరిశెట్టి సంకీర్త్ బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు గవర్నర్ వద్ద ఓ ఎస్ డి గా విధులు నిర్వహించి బదిలీపై భూపాలపల్లి జిల్లాలో ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీలేదని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకొని సమస్యలను పరిష్కరించే విధంగా ముందుకు వెళ్తానని నూతన ఎస్పి సిరిశెట్టి సంకీర్త్ అన్నారు.

## ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేసిన మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి

**లింగాల గణపురం, నవంబర్, 23 (ప్రజాజ్యోతి)**



మండలంలో పర్యటించిన మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి ఇటీవల మండలంలోని సిరిపురం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు బూడిద మౌనిక నూతన గృహానికి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా గుడి వంశీ రెడ్డి మాట్లాడుతూ పేదింటికలను నిజం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందని ప్రజా పాలనలో ప్రజలు ప్రజా సంక్షేమ పథకాలు అందుకోవాలని పేదల ఇంటి కల ఇందిరమ్మ ఇల్లు ద్వారా నెరవేరుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందుతున్నాయని తెలిపారు కార్యక్రమంలో లింగాల గణపురం మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరు శివకుమార్, జీడికల్ దేవస్థానం చైర్మన్ మూర్తి, మార్కెట్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా “బంగారు కుటుంబ బలగం”

### -క్రీ.శే.దుడ్డే లక్ష్మినర్సమ్మ-ఎల్లయ్య గౌడ్ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం




**సంగెం,నవంబర్23(ప్రజాజ్యోతి):**

మండలంలోని మొండ్రాయి గ్రామానికి చెందిన క్రీ.శే.దుడ్డే లక్ష్మినర్సమ్మ-ఎల్లయ్య గౌడ్ గార్లకు ఏడుగురు కుమార్తెలు ఒక కుమారుడు సంతానం.ఈ ఏడుగురు సంతానంలో తడక మల్లు రమ గ్రామం:గురిజాల(చెన్నారావుపేట మండలం)వెంకటాపురం నివాసం మండలం:దుగ్గొండి).,నాళ్ళం వీరలక్ష్మి భర్త పేరు కొమ్మయ్య గ్రామం:కొత్తూర్(రాయపర్తి మండలం),చిరగొని వరలక్ష్మి భర్త పేరు ఆగయ్య గ్రామం:తరాలపల్లి(మండలం ఖాజీపేట డివిజన్),మచ్చిక భద్రమ్మ భర్త పేరు బుచ్చివీరయ్య గ్రామం:గురిజాల(మండలం చెన్నారావుపేట)నివాసం:ముమ్మిడివరం మండలం:సంగెం,గొడిశాల కాంతమ్మ భర్త పేరు మల్లయ్య గ్రామం:గురిజాల(మండలం చెన్నారావుపేట),ఊడుగుల లింగమ్మ భర్త పేరు రామయ్య గ్రామం:ఉప్పరపల్లి(మండలం చెన్నారావుపేట),దుడ్డే వీరమల్లు భార్య పేరు సమ్మక్క గ్రామం:మొండ్రాయి(మండలం సంగెం),ఉడుగుల సుగుణమ్మ భర్త పేరు వీరస్వామి గ్రామం:అప్పల్ రావుపేట(మండలం నెక్కొండ),ఈ ఏడుగురు కూతుర్లు ఒక కుమారుడుకి ఇరవై తొమ్మిది మంది సంతానం.వీరిలో ఆడవాల్లు ఆరుగురు,మిగితవారు ఇరవై ముడు మంది ఉన్నారు.ఈ ఇరవై ముడు మంది పురుషుల్లో పదమూడు మంది పురుషులు మాత్రమే ఉన్నారు.విరందరికి ఇరవై తొమ్మిది మంది సంతానం.మొత్తం రెండు వందల యాభై ఒకటి మంది సంతానం.వీరు వివిధ వృత్తులలో స్థిరపడ్డారు.ఇదిలా ఉండగా..తరతరలుగా ఈ బంధం కొనసాగలనే ముఖ్య ఉద్దేశ్యంతో ఈ ఆత్మీయ సమ్మేళనం నిర్వాహించుకుంటూన్నామని తెలిపారు.ఈ సమ్మేళన్నాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి కుటుంబ సభ్యులు భవిష్యత్తులో ఆనందంగా జీవించాలని బంధం బలగమని పెర్గొన్నారు.ఈ కుటుంబాలు ఆర్థిక పరిస్థితిలను ఎదుర్కొని ఈ స్థితిలో ఉన్నాయాని అన్నారు.భవిష్యత్తుల్లో కూడా పిల్లలు మేధావులుగా తీర్చిదిద్దాలని వారు ఆకాంక్షించారు. బావితరాలకు కూడా ఈ బంధాలు ఉండాలని కోరుకున్నారు. నవుడు భూమి మీదకు వచ్చినప్పుడు కష్టనష్టాలు ఉంటాయి కనుక అధిరోహించి అభివృద్ధి చెందాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీనర్సమ్మ ఎల్లయ్య దంపతులకు కలిగిన సంతానం ఏడుగురు కూతుర్లు ఒక్క కుమారుడు దంపతులకు చెందిన కూతుర్లు,అల్లుళు,,కొడుకులు,కోడళ్ళు,మనుమండ్ల,మనవరాళ్లు,ముని మనవరాళు,,ముని మనుమండ్లు వారి కుమారునికి సంబంధించిన కొడుకులు,కోడళ్ళు,కూతుర్లు,అల్లుళ్లు,మనుమండ్లు,మనవరాళు,ముని మనవరాల్లు,ముని మనవం,తదితరులు పాల్గొన్నారు

# సీసీ రోడ్లపై పర్యవేక్షణ కరవు

### కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం -ఇదే అదునుగా కాంట్రాక్టర్ల ఇష్ట రాజ్యం

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 23 (ప్రజా జ్యోతి)**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాల నుండి సివిల్ కాంట్రాక్టర్లు వేస్తున్న సిసి రోడ్ల నిర్వహణ చాలా దారుణమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. రోడ్లమీద రోడ్లు వేసినప్పటికీ సిసి రోడ్లు నాణ్యత లోపించి పగుళ్ళతో బీట్లు వారి సిసి రోడ్లు వేసిన అనంత కాలంలో డ్యామేజ్ కావడం విడ్డూరం అందులో భాగంగా రైతులకు సంబంధించిన గోదావరి దారి వైపు వేస్తున్న సిసి రోడ్లు నిబంధనలకు విరుద్ధంగా అక్రమాలకు తావు తీసే విధంగా వేస్తున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం విడ్డూరం ఓవైపు వేసిన రోడ్లకు క్వాలిటీ చెకింగ్ బృందాలు యధావిధిగా షరా మామూలు అన్నట్టుగానే క్లియరెన్స్ ఇస్తూ సొమ్ము చేసుకుంటున్నారా అన్న విమర్శలకు దారి తీస్తుంది. క్యూ సి, చూసి చూడనట్టుగా వ్యవహరించడం పలు విమర్శలకు దారితీస్తుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు మహాదేవపూర్ మండలంలో వేస్తున్న సిసి రోడ్లపై పూర్తి నివేదిక తెప్పించుకొని ఎన్ని రోడ్లు వేశారు. ఏ మేరకు భద్రంగా ఉన్నాయో లెక్కలు చూడాల్సిన బాధ్యత అధికారులపై ఎంతైనా ఉందని మండల వాసులు డిమాండ్ చేస్తున్నారు.

## మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

**చిట్యాల( ప్రజా జ్యోతి ) నవంబర్ 23**

, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలోని రైతు వేదిక లో ఇందిరా మహిళా శక్తి లో భాగంగా మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య గండ్ర సత్యనారాయణ రావు హాజరై మహిళలకు చీరల పంపిణీ చేశారు. మహిళలు అభివృద్ధి చెందుతేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆడబిడ్డలకు చీరే సారె పెట్టడం తెలంగాణ సాంప్రదాయం అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీకృష్ణ నాయకులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ చిలకల రాయకుమురు అల్లం కొండ కుమార్ బుర్ర తిరుపతి తదితరులు పాల్గొన్నారు



# జఫర్ గడ్ మండల కేంద్రం లోని సొసైటీ ఐకేపీ సెంటర్ల పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టడం సరికాదు

### కోరుకొప్పుల నాగేష్ గౌడ్ బిజెపి మండల అధ్యక్షులు



ప్రజా జ్యోతి జఫర్ గడ్నవంబర్ 23

జఫర్ గడ్ మండలం లోని అలియాబాద్ ప్రాంతం లో వ్యవసాయ భూమి కలిగిన రైతు వడ్లు కొనడం లేదు అని మాకు వారి సమస్యలు తెలియచేయడం జరిగింది బిజెపి స్థానిక సంస్థల మండల కన్వీనర్ మారేపల్లి రవి మన్ కి బాత్ మండల కన్వీనర్ గిరాగోని యాదగిరి గౌడ్ బూత్ అధ్యక్షులు మొటుక ప్రేమ్ అన్నేబోయిన సంతోష్ చవనబోయిన శ్రీను తాటికాయల హరికృష్ణ గార్లతో కలిసి సమాచారం కోసం %్రూాజూజ% సెంటర్ నీ సంప్రదించడం జరిగింది అనంతరం ఎర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ రైతుల మంచి చేస్తాం అని అధికారం లోకి వచ్చిన కాంగ్రేస్ ప్రభుత్వం రైతులను %దీ=ూ% లాగే వంచిస్తున్నది అధికారం లోకి వచ్చి రెండు వసంతాలు గడుస్తున్న రైతులకు ఇస్తాను అన్న బోనస్ సంగతి మర్చిపోయారు ఐకేపీ సెంటర్లు సొసైటి లు అంటూ రైతులను ఇబ్బంది చేయడం కాంగ్రెస్ పార్టీ బి ఆర్ ఎస్ పార్టీని మించిపోయింది 100 లోపు ఉన్న వడ్ల బస్తాలను సెంటర్ లోనే తూకం వేసి రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలి సెంటర్ల లో హమాలీలా చార్జీలు ఎలాగూ చెల్లిస్తున్నారు పనిలో పనిగా అక్కడే తక్కువ సంచులు తూకం వేస్తె రైతులకు హామీలీలకు చాలా ఉపయోగం ఉంటుంది తరుగు మెరిగెల పేర్లతో రైతులను కన్నీరు పాలు చేస్తున్న సెంటర్లు సెంటర్లలలో వడ్లు ఎండలేదు అని తీసుకోకుండా కారణాలు చెప్పడం వాళ్ళ రైతులు ఏం చేయాలో తెలియక స్థలం లేక రోడ్ల పైన ఎండపోస్తున్నారు ఏ ప్రయాణికుడుకి నష్టం జరిగిన ఐకేపీ సొసైటీ సెంటర్లు మరియు ప్రభుత్వమే బాధ్యత వహించాలి సొసైటీ చైర్మన్ డైరెక్టర్ ల నిర్లక్ష్యం వాళ్ళ రైతులు యూరియా అందక రుణమాఫీ కాక అనేక ఇబ్బందులు పడుతున్నారు కనీసం కార్యాలయం శిధిలా వస్థలో ఉన్న ఇప్పటికి పట్టించుకోవడం లేదు అని తెలిపారు.

# మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

**ప్రతీ పని, ప్రతీ పథకానికి మహిళల పేరు మీదనే అమలు.**

**కోటి మంది మహిళలకు ఒకే రకమైన చీరలు. - 18ఏళ్ళు నిండిన ప్రతీ మహిళకు చీరలు పంపిణి చేయాలి..**



ప్రజా జ్యోతి ఘనపూర్ స్టేషన్నవంబర్ 23

మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యతలిమహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబం అభివృద్ధి చెందుతుందిగత ప్రభుత్వం ఇచ్చిన చీరలను పొలాల్లో దిష్టి బొమ్మలకు కట్టే వారుకాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు నాణ్యమైన చీరలను అందిస్తుంది.మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ....మహిళల ఆత్మగౌరవాన్ని నిలిపేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ నిర్వహిస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు, మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు అన్నారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ లో నిర్వహించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని 5మండలాలు లింగాల ఘనపూర్, రఘునాథపల్లి, స్టేషన్ ఘనపూర్, జఫర్ గడ్, చిల్పూర్ మండలాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణి కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు, ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కోటి మంది మహిళలకు కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ పంపులు మరియు ఆగ్రో రంగాలలో మహిళలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు మాట్లాడుతూ.... ఎలాంటి కుల మత తారతమ్యం లేకుండా 18ఏళ్ళు నిండిన ప్రతీ మహిళకు చీరలు అందించాలని అన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చీరలు అందిస్తున్నారని తెలిపారు. మహిళా సాధికారాతకు, మహిళా సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని అందులో భాగంగానే ప్రతీ పనిలో, ప్రతీ పథకంలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నారని వెల్లడించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలను మహిళల కోసం అమలు చేస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో, నిర్మాణంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం మొదటి స్థానంలో ఉందని అన్నారు. పేదలైన అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. జనగామ జిల్లాలో స్టేషన్ నియోజకవర్గ పరిధిలోని 5మండలాలలో 3మండలాల స్వయం సహాయక సంఘాలకు మాత్రమే ఆర్టీసీ బస్సులు వచ్చాయని, మిగతా రెండు మండలాలకు కూడా వెంటనే ఆర్టీసీ బస్సులు వచ్చే విధంగా చూడాలని కలెక్టర్ గారిని కోరారు. జనగామ జిల్లాలో మహిళా సంఘాల సభ్యులకు పాడి పశువులను అందించాలని సూచించారు. ప్రతీ ఎస్ హెచ్ జి లో ఒకరికి రెండు బర్లు లేదా నాలుగు ఆవులు ఇవ్వాలని అలాగే మండలానికి ఒక ఆర్టీసీ బస్సు, పెట్రోల్ బంక్, సోలార్ ప్లాంట్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వనిత టీ స్టాల్స్ తో పాటు పాల ఉత్పత్తుల విక్రయ కేంద్రాలను కూడా ఏర్పాటు చేయాలని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో పాటు నాకూ మహిళలు అంటే ప్రత్యేక అభిమానం అని అన్నారు. ఎందుకంటే నాకు 3ఆడపిల్లలు, 6గురు అక్కచెల్లల్లు ఉన్నారని తెలిపారు. పేదరికాన్ని లెక్కచేయకుండా చదువుకున్నాను కాబట్టే ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నానని, నేడు రెండు తెలుగు రాష్ట్రాలలో పరిచయం అక్కరలేని పేరు కడియం శ్రీహరి అని పేర్కొన్నారు. మీ అందరి ఆశీర్వాదంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని వెల్లడించారు.వరంగల్ ఎంపీ డాక్టర్ కకడియం కావ్య మాట్లాడుతూలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈసారి నాణ్యమైన చీరలను అందిస్తుందన్నారు. మహిళల సామాజిక%-%ఆర్థిక శక్తివంతత కోసం ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రతి పథకం మహిళల జీవితాల్లో స్థిరమైన మార్పు తీసుకువస్తోందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబం అభివృద్ధి చెందుతుందని, కుటుంబం అభివృద్ధి చెందితే సమాజం సుసంపన్నమవుతుందని ఎంపీ పేర్కొన్నారు. మహిళలు విద్య, ఉపాధి, వ్యాపార రంగాల్లో ముందుకు రావడానికి ప్రభుత్వం అవసరమైన సదుపాయాలన్నీ అందిస్తున్నదని అన్నారు. మహిళల ఆరోగ్య భద్రత, ఆర్థిక భద్రత, స్వయం ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టితో ఇందిరమ్మ రాజ్యం పనిచేస్తోందని తెలిపారు.ఈ చీరల పంపిణీ కేవలం ఒక పథకం మాత్రమే కాదు, మహిళల పట్ల ప్రభుత్వ మనసులోని గౌరవానికి ప్రతీక అని ఎంపీ అన్నారు. ప్రతి ఇంటికి వెలుగు చేరేలా, ప్రతి మహిళ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని చెప్పారు. మహిళలు ఏ రంగంలోనైనా ముందుకు రావడానికి రాష్ట్ర ప్రభుత్వం తమతో కలిసి నిలుస్తుందని, మహిళల అభివృద్ధి కోసం ఎలాంటి రాజీపడబోమని ఎంపీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కర్ణాకర్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలయ్య, డిఆర్ డివో, ఆర్డివో, డిపిఎంలు, ఎపిఎంలు, మహిళా సంఘాల జిల్లా, మండలలాల అధ్యక్షులు, వివోలు, వివోఏలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో కోతుల బీభత్సం

**-అడవిలో ఉండాల్సిన కోతులు జనావాసాల్లోకి**

**ఒంటరి వృద్ధురాలిపై దాడికి ప్రయత్నించిన వానరాలు**



చెన్నారావుపేట నవంబర్ 23 (ప్రజా జ్యోతి)

వరంగల్ జిల్లా చెన్నారావుపేట పాత ముగ్ధంపురం గ్రామంలో గత కొంతకాలంగా కోతుల దాడులు పెరిగి ప్రజలు భయంతో వణికిపోతున్నారు. అడవుల్లో ఉండాల్సిన కోతులు గ్రామంలోకి గుంపులు గుంపులుగా వలస వచ్చి స్థానికులకు నిద్ర పట్టకుండా చేస్తున్నాయి. ఇంటి పైన పరిసరాల్లో తిరిగే ఈ కోతులు ఆహారం కోసం ఇళ్ళలోకి చొరబడుతూ లోపల ఉన్న వారిపై దాడికి ప్రయత్నిస్తున్నాయి ముఖ్యంగా ఒంటరి వృద్ధులను చిన్నపిల్లలను లక్ష్యంగా చేసుకుంటున్నాయి. ఈ ఆకస్మిక దాడుల కారణంగా పిల్లలను వృద్ధులను ఒంటరిగా వదలాలంటే గ్రామస్తులు భయపడుతున్నారు. ఈ బాయనక పరిస్థితి పై గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోతుల బెడద మా నిత్య జీవితాన్ని అస్తవ్యస్తం చేస్తుంది అన్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు అటవీ శాఖ సిబ్బంది జోక్యం చేసుకొని ఈ కోతులను సురక్షిత ప్రాంతాలకు తరలించి మమ్మల్ని కాపాడాలి అంటూ పాత ముగ్ధంపురం గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# బూర్గుమల్ల గ్రామంలో మహిళా శక్తి ఇందిరమ్మ చీరల పంపిణీ



పర్వతగిరి, నవంబర్ 23 (ప్రజాజ్యోతి)

పర్వతగిరి మండలం బూర్గు మల్ల గ్రామంలో మహిళా శక్తి ఇందిరమ్మ చీరల పంపిణీ పథకం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూరుగుమల్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు పొదుపు సంఘం సి ఏ లు,అంగన్వాడీ టీచర్స్,గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమానికి నిధులు కేటాయించి మహిళలకు చీరలు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి కి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి మంత్రి సీతక్క కి వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు కి మహిళ సంఘాల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహ ప్రతిష్ట కళ్యాణ మహోత్సవం



లింగాల గణపురం, నవంబర్, 23 (ప్రజాజ్యోతి)::-

మండలంలోని కుందారం గ్రామంలో అంగరంగ వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహ ప్రతిష్ట వేద పండితులు కృష్ణమాచారి చేతుల మీదుగా నిర్వహించారు. అనంతరం లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం బిట్ల బాబు స్వరూప, ఉపేందర్ పద్మ, దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బిట్ల బాబు మాట్లాడుతూ గ్రామంలో లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం నిర్మించి ఈరోజు ప్రతిష్టాపన కార్యక్రమం స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొనడం నా చేతుల మీద జరగడం చాలా ఆనందంగా ఉందని ఎన్ని ఆటంకాలు జరిగిన స్వామి వారు లోక కళ్యాణార్థం కళ్యాణ మహోత్సవం నిర్వహించామని గ్రామంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని లక్ష్మీ నరసింహ ఆశీస్సులు ఎల్లవేళలా తోడుండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాను తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, టీడీపీల నుండి బిఆర్ఎస్ లో చేరికలు

### గులాబి కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే చల్లా



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 23, (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్,టీడీపీ నాయకులు ఆ పార్టీలకు రాజీనామా చేస్తూ పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. వారికి గులాబీ కండువాకప్పి మాజీ ఎమ్మెల్యే పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. భారాసలో చేరిన వారిలో టీడీపీ మండల అధ్యక్షులు గోనె మధుకర్,కాంగ్రెస్ నాయకులు కో ఆప్షన్ సభ్యులు అన్నం రాజు,నాయకులు అన్నం మొగిలి,నామాని యాదగిరి,మారేడుగొండ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, మాజీ సర్పంచ్ సావు రాజేశ్వర్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు రాయరాకుల రవీందర్, కార్యదర్శి మోతే రమేష్, మాజీ సొసైటీ చైర్మన్ నాగనబోయిన సాంబయ్య, సొసైటీ మాజీ డైరెక్టర్ లకిడే శివరామ్, యూత్ నాయకులు వేల్పుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వాకటి శ్రీహరిని సన్మానించిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 23,(ప్రజా జ్యోతి):** హన్మకొండ జిల్లా పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర మత్య, క్రీడా మరియు యువజన సర్వీసులు, పశుసంవర్ధక పాడి పరిశ్రమాభివృద్ధి శాఖల మంత్రి వాకటి శ్రీహరి, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆహ్వానం మేరకు ఆది వారం హన్మకొండ హంటర్ రోడ్ శాయంపేట లోని నివాసానికి తేనీటి విందుకు విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీహరిని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేనాయిని రాజేందర్ రెడ్డి, స్పోర్ట్స్ కార్పొరేషన్ చైర్మన్ శివసేన రెడ్డి, హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా స్పోర్ట్స్ కార్పొరేషన్ చైర్మన్ శివసేన రెడ్డి నియమితులై నివాసానికి విచ్చేసిన సందర్భంగా మొదటిసారి తమ నివాసానికి విచ్చేసిన సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి





**పరకాల, నవంబర్ 23,(ప్రజాజ్యోతి):** ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల, నడికుడ, ఆత్మకూర్ మరియు దామెర మండలాల పరిధిలోని మహిళలకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది అని, ఆడబిడ్డలకు సారే పంపిణీ చేసి మన ముఖ్యమంత్రి రేవంతన్న మహిళలను గౌరవిస్తున్నారని అన్నారు. మహిళా సాధికారికత నిర్ణయం తీసుకునే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని, మహిళలను గౌరవించుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ, మహిళా శక్తిని గౌరవించబడడమే ప్రధానమన్నారు. ఉచిత బస్సు సౌకర్యం మహిళలకు కల్పించిదన్నారు. పొదుపు ఆలోచన ద్వారా కుటుంబ ఆర్థిక పరిస్థితులను మార్పు తీసుకువచ్చే వ్యవస్థ మహిళా సంఘాల గ్రూపు వల్ల కలిగిందన్నారు. ఎవరి సహాయం లేకుండా మహిళలు వారికి వారే ఎదగాలనే ఉద్దేశం మహిళా గ్రూపులకు ఏర్పాటు అని, ఇబ్బందులు వచ్చిన మీరు మీరే అభివృద్ధి చెందాలన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచుకొని రాష్ట్ర, దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు కల్పించే మహిళా గ్రూపుల శక్తి అదే మహి శక్తి అన్నారు. మండల సమాఖ్య నాయకత్వంలో సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేయడం వల్ల ఆర్థికంగా బలపడతాడని తెలిపారు.

రేవంత్ అన్న నాయకత్వంలో మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని,2047 విజన్ మహిళా సాధికారికత సాధన అన్నారు. ప్రతి కుటుంబం మాదిగ అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.మహిళా శక్తి ఉప్పెనలా ముందుకు సాగాలి అని, ఎన్ని అడ్డంకులు వచ్చిన లక్ష్యం వైపు అడుగులు వేయాలి అన్నారు. పరకాల మహిళా డైరీ ఏర్పాటు మహిళలపై పూర్తి నమ్మకంతో ఏర్పాటు చేస్తున్నామని ఇది అందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు.

### హనుమకొండలో హాఫ్ మారథాన్ విజయవంతం

# ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం ముందడుగు





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 23, (ప్రజా జ్యోతి):** హనుమకొండ బాలసముద్రం హయగ్రీవాచారి స్టేడియంలో ఆదివారం నిర్వహించిన వరంగల్ ఫస్ట్ ఎడిషన్ హాఫ్ మారథాన్‌ను రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, క్రీడలు %ు% యువజన సర్వీసులు శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు. నాయిని విశాల్ ట్రస్ట్, క్రెడాయి వరంగల్ సహకారంతో, తెలంగాణ రన్నర్స్%-%వరంగల్ రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మంత్రి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య తెలంగాణ లక్ష్యంతో క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నదని, వరంగల్ నగరంలో స్టేడియం, స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుతో క్రీడా వాతావరణం బలోపేతం అవుతోందని తెలిపారు. ప్రపంచ స్థాయి ఈవెంట్లలో చిన్న దేశాలు కూడా విజయాలు సాధిస్తుండగా, తెలంగాణలోని ప్రతిభను వెలికి తీయడానికి ప్రభుత్వం సీఎం కప్, కొత్త స్పోర్ట్స్ పాలసీ చేపడుతున్నదని అన్నారు. ఈ హాఫ్ మారథాన్‌లో 2600 మంది రన్నర్లు పాల్గొన్నారు. ఉదయం 5.30 గంటలకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి జెండా ఊపి ప్రధాన రన్ ప్రారంభించగా, 5 కిమీ రన్‌ను మంత్రి శ్రీహరి ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కే.ఆర్. నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, నగర పోలీస్ కమిషనర్ సంప్రీత్ సింగ్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ సాంస్కృతిక ఉత్సవాల్లో మాదాసు లక్ష్మీనారాయణకు ఘన సన్మానం

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్23** ఎన్టీఆర్ జిల్లా అధికారుల సహాయ సహకారాలతో కోహాన్స్ సౌజన్యంతో ఆంధ్ర రాష్ట్ర సృజనాత్మకత సంస్కృతి సమితి, మల్లెతీగ సాహిత్య సేవా సంస్థ నిర్వహించిన జాతీయ సాంస్కృతిక ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన కవి సమ్మేళనంలో గణపురం మండలం కేంద్రానికి చెందిన మాదాసు లక్ష్మీనారాయణ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. నవంబర్ 22 శనివారం విజయవాడ లోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన ఉత్సవ వేదిక పై మాదాసు లక్ష్మీనారాయణ 'కృత్రిమ మేధ'శీర్షికతో కవితా పఠనం చేసి ఆహుతులను ఆకర్షించి అభినందనలు పొందారు.వేదికపై నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు కళారత్న బిక్కి కృష్ణ , క్రిష్ణా జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డా.జి.వి.పూర్ణచంద్, విమల సాహితీ వ్యవస్థాపకులు ప్రముఖ కవి జెల్ది విద్యాధరరావు మల్లెతీగ సంపాదకులు కలిమిశ్రీ చేతులమీదుగా ఈ సన్మానాన్ని పొందారు.



# రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది, బిఆర్ఎస్ ప్రభుత్వమే, జి ఎస్ ఆర్,



**శాయంపేట నవంబర్ 23 ప్రజాజ్యోతి :**
రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మండలంలోని సురేఖ సమైక్య కార్యాలయంలో ఏర్పాటుచేసిన చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటి మందిని కోటీశ్వరులను చేయాలనే దృడ సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. మహిళల పేరిట అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. మహిళలు ఈ పథకాలను దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. ఉచిత కరెంటు,ఫ్రీ బస్సు, సన్న బియ్యం, రేషన్ కార్డులు రాష్ట్ర ప్రజలకు నిరంతరంగా అందిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని పేర్కొన్నారు. త్వరలోనే మహిళలకు 2500 పథకాన్ని వర్తింప చేస్తామని అన్నారు. కొత్త పింఛన్లను అందిస్తామని అన్నారు. గత ప్రభుత్వం చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో చేస్తున్నదని అన్నారు. ఇంటికో ఉద్యోగం, మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి రైతు రుణమాఫీ వంటి వాటిని బిఆర్ఎస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని విమర్శించారు. రాష్ట్రాన్ని సంక్షోభంలో పడేసి, అందిన కాడికి కుటుంబ సభ్యులందరూ దోచుకున్నారని అన్నారు. ప్రజలు గమనించి రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. భూపాలపల్లి నియోజకవర్గం శాయంపేట మండల కేంద్రాన్ని అని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఎవరైనా అవినీతికి పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# మహిళ సంఘాల సభ్యులు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

- మహిళ సంఘాలకు రూ. 26కోట్ల వడ్డీ లేని రుణాలు
- మేడారం జాతర సమయంలో జాతీయ రహదారికి ఇరువైపులా ఫుడ్ కోర్ట్ దుకాణాలకు అనుమతి
- రాష్ట పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
మహిళా సంఘాల సభ్యులకు ఇచ్చే రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, రూ.26 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను అందించడం జరుగుతుందని పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం మల్లంపల్లిమండల కేంద్రంలో మండలపరిధిలోని మహిళా సంఘాలకు మంత్రి సీతక్క జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి లతో కలిసి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం మండలం లోని స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 210 మహిళ సంఘాల కు 26 కోట్ల రూపాయల ఋణాల చెక్కును మంత్రి సీతక్క అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మహిళలు అన్నిరంగాలలో అభివృద్ధి పథంలో దూసుకు పోతున్నారని,ప్రజాప్రభుత్వం ఏర్పడిన మొదటి నుండి తెలంగాణ మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ బ్యాంక్ లింకేజీ ద్వారా వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని రుణాలను మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకుంటూ వ్యాపార రంగాలలో ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. మల్లంపల్లి మండల కేంద్రం నుండి యువత ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రతిభ కనబరిచారని,టైర్ల పంచర్ షాప్ తో జీవనం కొనసాగించే వ్యక్తి కూతురు గ్రూప్ -1ద్వారా డీఎస్పీ ఉద్యోగం సాధించిందని మరి కొంత మంది యువత పోలీస్,టీచర్ ఉద్యోగాలకు ఎంపికయ్యారని వారందరిని అభినందిస్తూ వారి స్ఫూర్తితోనే యువత కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మహిళలు కూడా వ్యాపార రంగాలలో మగవారికి దీటుగా ఆర్థిక అభివృద్ధి సాధించాలని పేర్కొన్నారు. మేడారం జాతర సమయంలో వేలాది మంది భక్తులు జాతరకు వస్తు ఉంటారని ఈ సందర్భంగా జాతీయ రహదారికి ఇరు వైపులా ఫుడ్ కోర్ట్స్, దుకాణాలు,వ్యాపారాలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా అనుమతి ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు డిఆర్డీఓ శ్రీనివాసరావు,ప్రజా ప్రతి నిధులు,మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# వైన్ షాప్ ముందు విచ్చలవిడిగా వాహనాలు నిలిపివేత

**ఇబ్బంది పడుతున్న వాహనదారులు, పాదాచార్యులు,**

మండలంలోని కొప్పుల గ్రామంలో ఉన్నటువంటి వైన్ షాప్ ముందు రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిపివేయడంతో వచ్చి పోయే వాహనాదారులకు మరియు పాదాచారులకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాహనాదారులు వాపోయారు. ఎక్సైజ్ అధికారులు స్పందించి వైన్స్ యజమాన్యానికి పార్కింగ్ ప్లేస్ లోనే వాహనాలు నిలవాలని అధికారులు సూచించాలని కోరారు.

## ఎర్రమ్మగడ్డ ఆది జాంబవ నూతన కమిటీ ఎన్నిక

**యూత్ అసియేషన్ అధ్యక్షుడుగా జన్ను పవన్ కళ్యాణ్**

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్23**



ఎర్రమ్మగడ్డ ఆది జాంబవ నూతన కమిటీ ఎన్నిక ఆదివారం జరిగింది. యూత్ అసియేషన్ అధ్యక్షుడుగా జన్ను పవన్ కళ్యాణ్. కార్యదర్శి మేకల వంశీకోశాధికారి చిలువేరు విద్య సాగర్. ఉపాధ్యక్షుడు మేరుగు గణేష్, ఆర్గనైజర్ ఆలూరి నితిన్ జాయింట్ సెక్రెటరీ దుప్పటి అజయ్ వర్మ, ప్రధాన కార్యదర్శి ప్రేమ్ సాగర్ గౌరవ సలహాదారుగా మంద మహేష్, గౌరవ అధ్యక్షులుగా సామర్ల నాగరాజు, సభ్యులుగా కొయ్యల రమేష్ మెరుగు ప్రశాంత్ పెండ్యాల శ్రీకాంత్ రేణు కుంట్ల హర్షవర్ధన్ మల్యాల అరుణ్ జన్ను ప్రశాంత్ లు ఎన్నికయ్యారు.

# ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణి చేసిన మంత్రి



**గణపురం ప్రజాజ్యోతి నవంబర్23**

గణపురం మండలం కుందూరుపల్లి ఏ ఎస్ ఆర్ గార్డెన్ లో ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి మహిళా సోదరీమణులకు చీరలను పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజబాబు జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి జిల్లా ఎస్పీ సంకీరత్ సంబంధిత శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గణపురం ఆర్టిసీ బస్టాండ్‌లో మూత్రశాలలకు తాళాలు

**ప్రయాణికుల ఆగ్రహం ఆర్టీసీ అధికారులు స్పందించాలి**

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్23**



గణపురం మండల కేంద్రం లో గల ఆర్టీసి బస్టాండ్ నందు మూత్రశాలలు మరుగు దొడ్లకు తాళాలు వేసి ఉండడం వల్ల బస్సుల కోసం వేచి చూసే ప్రయాణికులు గణపురం కేంద్రానికి వివిధ పనుల రీత్యా వచ్చే మహిళలు, పేషంట్లు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ నుంచి గణపురం క్రాస్ రోడ్(గాంధీనగర్) కు వెళ్లిన కూడా మూత్ర శాలలు లేక నరక యాతన పడుతున్నారు ఇకనైనా సంబంధిత అధికారులు బస్టాండ్ లో మూత్ర శాలలు తెరిపించాలని, అపరిశుభ్రంగా లేకుండా చూడాలని, గాంధీ నగర్ క్రాస్ రోడ్ (గాంధీనగర్) నందు మూత్ర శాలలు, మరుగుదొడ్లు నిర్మించాలని ప్రజలు ప్రయాణికులు వేడుకుంటున్నారు.

## మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు తల్లి మృతి

**నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ సిరికొండ**



గణపురం ప్రజాజ్యోతి నవంబర్ 23 గణపురం మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ జంగిలి వెంకటేశ్వరరావు తల్లి జంగిలి. శమంతకమని అనారోగ్యంతో ఆదివారం మృతి చెందగా మృతుని కుటుంబాన్ని ఎమ్మెల్సీ ప్రతిపక్ష నేత మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి పరామర్శించి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## నేటి ప్రజావాణి రద్దు

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 23 (ప్రజాజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధ ప్రక్రియలో, దానితో పాటు స్వయం సహాయక సభ్యులకు యూనిఫాం చీరల పంపిణీ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు విధి నిర్వహణలో ఉన్నందున నేటి ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్టు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కలెక్టర్ కోరారు.

## బాల్య వివాహాన్ని నిలిపివేసిన అధికారులు

**బాల్యవివాహం చేయడం సహకరించడం ప్రోత్సహించడం హాజరుకావడం చట్టపరంగా నేరం**

**జిల్లా సంక్షేమ అధికారి : కోదండరాములు**



జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 23 (ప్రజాజ్యోతి) : జనగాం జిల్లాలోని గాయత్రి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం బాల్య వివాహం జరుగుతుందని చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు అందిన సమాచారం మేరకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్‌లైన్, పోలీసు శాఖ, ఐ.సి.డి.ఎస్ శాఖ సిబ్బంది సంయుక్తంగా వెంటనే స్పందించి, సంఘటన స్థలానికి చేరుకొని, బచ్చన్నపేట మండలానికి చెందిన బాలికను నర్మేటకు చెందిన అబ్బాయితో బాల్యవివాహం చేయడానికి ఏర్పాట్లు జరుపుతున్నారని గుర్తించారు. వెంటనే వివాహాన్ని అడ్డుకుని, బాలికను రక్షణలోకి తీసుకొని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపరిచారు. అనంతరం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆదేశానుసారం బాలికను సంరక్షణ కోసం బాలికల బాలసదనం చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ కు పంపించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి కోదండరాములు మాట్లాడుతూ బాల్యవివాహం చేయడం, సహకరించడం, ప్రోత్సహించడం, హాజరుకావడం కూడా చట్టపరంగా శిక్షార్హమే అని తెలిపారు. బాల్యవివాహ నిషేధ చట్టం (పిసిఎంఎ- 2006) ప్రకారం లక్ష రూపాయల వరకు జరిమానా లేదా రెండు సంవత్సరాల వరకు జైలుశిక్ష విధించబడుతుందని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా బాల్యవివాహం జరుగుతుందనే సమాచారం తెలిసినా, వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 కు తెలియజేయాలని, ఇచ్చే సమాచారాన్ని గోప్యంగా ఉంచనున్నట్లు తెలిపారు.

# కొత్త వారు కనబడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలి



కన్నాయిగూడెం నవంబర్23 (ప్రజాజ్యోతి): ములుగు జిల్లా కన్నాయిగూడెం లో మద్యం సేవించి వాహనాలు నడపవద్దని అసాంఘిక శక్తులకు సహాయం చేయవద్దని కన్నాయిగూడెం ఎస్సై ఇనిగాల వెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. వచ్చి పోయే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి వాహనదారుల యొక్క రిజిస్ట్రేషన్ , ఆధార్ కార్డులు పరిశీలించారు. అనుమానితులను విచారించి వదిలిపెట్టారు. మండలంలో కొత్త వ్యక్తులు వస్తే ఆశ్రమం ఇవ్వద్దని కొత్త వ్యక్తులు కనబడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని మండల ప్రజలకు సూచించారు. మండలంలోని ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

# చెత్త తొలగింపు పనులలో నిర్లక్ష్యం తగదు

**- నగర మేయర్ గుండు సుధారాణి**

**- 29 వ డివిజన్ లో శానిటేషన్ తనిఖీలు నిర్వహించిన మేయర్**




వరంగల్ సిటీ, నవంబర్ 23(ప్రజాజ్యోతి): చెత్త తొలగింపు పనులలో నిర్లక్ష్యం తగదని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. ఆదివారం మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29 వ డివిజన్ లోని రాజీవ్ గాంధీ విగ్రహం ప్రాంతంతో పాటు పోతన నగర్ లోని సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి చెత్త నిర్వహణ తీరును పరిశీలించి సమర్థవంతంగా చేపట్టుటకు సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పారిశుధ్య సిబ్బంది చెత్తను ఎప్పటికపుడు తరలించడమే కాకుండా, తడి పొడి చెత్తను వేరుగా అందించేలా ప్రజల్లో అవగాహన కలిగించాలని అన్నారు. అనంతరం బల్దియా పోతన నగర్ లో నిర్వహిస్తున్న సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ను క్షేత్ర స్థాయిలో సందర్శించి చెత్త నిర్వహణ తీరును పరిశీలించి కంపాక్టర్ ల పని తీరును పరిశీలించి మాట్లాడుతూ ఏజెన్సీ వారు కంపాక్టర్ లను సమర్థవంతం గా నిర్వహించాలని కంపాక్టర్ మరమ్మత్తుకు గురైతే చెత్త తరలింపులో జాప్యం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి అందుబాటులో ఉంచాలని అన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

**రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మధు పాక ఎల్లయ్య**

**చెన్నారావుపేట అంబేద్కర్ నూతన మండల కమిటీ ఎన్నిక**

**నియామక పత్రం అందుకున్న మంచాల హరీష్**



చెన్నారావుపేట నవంబర్ 23 (ప్రజా జ్యోతి) అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు మధుపాక ఎల్లయ్య అన్నారు మండల కేంద్రంలో ఐకెపి కార్యాలయ ఆవరణంలో నర్మెట్ట యాదగిరి ఆధ్వర్యంలో మాదారపు మాణిక్యం అధ్యక్షతన అంబేద్కర్ యువజన సంఘం నూతన మండల కమిటీని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మధు పాక ఎల్లయ్య జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి నూతన కమిటీని అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులుగా మంచాల హరీష్ ప్రధాన కార్యదర్శి మేకల చందు ఉపాధ్యక్షులు మంద చిన్ను ఆకులపల్లి రవి సాదరాజు కోశాధికారి దిలీప్ కార్యదర్శులు బరిగెల మహేష్ రూపిక నటరాజ్ ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లయ్య మాట్లాడుతూ భారతదేశానికి అత్యంత బలమైన రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడానికి ప్రతి అంబేద్కర వాది కృషి చేయాలని రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులను ప్రతి పౌరుడు సాధించుకోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి కృషి పట్టుదల భారతదేశానికి చేసిన సేవలను ప్రతి ఒక్క పౌరుడికి వివరించి అంబేద్కర్ వాదాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు అనంతరం నవంబర్ 26 తారీకు భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవాన్ని సంబంధించిన కరపత్రాన్ని అందరి సమక్షంలో విడుదల చేయడం జరిగింది రేపు జరగబోయే రాజ్యాంగ అవతరణ దినోత్సవాన్ని ప్రతి ఒక్క గ్రామాన అంబేద్కర్ వాదులు ఘనంగా జరుపుకోవాలని అలాగే చెన్నారావుపేట నూతన కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగ అవతరణ దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఘనంగా జరపాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మందెల అరుణ్ కుమార్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు చిట్యాల బాబు జిల్లా ఉపాధ్యక్షులు మాదారపు మాణిక్యం బర్ల దేవదాస్ కన్సినింగ్ కమిటీ బాధ్యులు ముఖ్య సలహాదారులు సాదు నరసింగరావు రూపిక శ్రావణ్ కుమార్ సునీల్ కుమార్ మంచాల సదయ్య మాజీ ఎంపిటిసి మాదాసి కుమారస్వామి ఆకలపల్లి ఉప్పలయ్య రూపిక సుమన్ నవీన్ బాలజోజి ఒంటరి రాములు వివిధ గ్రామాల అంబేత్కర్ సంఘం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు

# మృతుడి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేత



**ఏటూర్ నాగారం నవంబర్ 23 ప్రజా జ్యోతి**

మండల కేంద్రంలోని మానసపల్లి గ్రామానికి చెందిన ఎం పెల్లి మురళి ఐటీవల్ల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం వారి కుటుంబాన్ని మండల కాంగ్రెస్ నాయకులు పరామర్శించి దశదినకర్మకు వారి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు చిటపట రఘు మాట్లాడుతూ మంత్రివర్యులు ధనసరి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనలమేరకు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారంతో మండల అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో.ఎంపెల్లి మురళీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,దశదిన కర్మ కార్యక్రమానికి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. అందజేయడం జరిగిందన్నారు. నిరుపేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న,జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్,రాష్ట్ర ఆర్టిఏ డైరెక్టర్ వసంత శ్రీనివాస్,మాజీ జడ్పీటీసీ నామ కరం చందు గాంధీ, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నరసింహారావు,టౌన్ అధ్యక్షుడు ఎండీ సులేమాన్,టౌన్ యూత్ అధ్యక్షుడు బండారి లక్కీ, జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి కొండగొర్ల పోషయ్య,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దొంగిరి మధుబాబు,జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గద్దల నవీన్,జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కట్కూరి భాగ్య,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గికూరు భాగ్య, మండల మహిళా కోర్డినేటర్ కర్ల అరుణ,ఎంపెల్లి రమాదేవి,గంపల శివ కుమార్, పోలబోయిన గోపాల్,పడిదల హన్మంత్,సునార్కని శ్రీనివాస్,నగవత్ కిరణ్, కందుకూరి రతన్ తదితరులు పాల్గొన్నారు.

# పాట ఆవిష్కరణ

**చిట్యాల( ప్రజా జ్యోతి ) నవంబర్ 23,**

" నమ్మాలో నమ్మొద్దో తెలుస్తలేదురో " పాట ఆవిష్కరణను ఆదివారం మండల కేంద్రంలో మండలాధ్యక్షులు గూట్ల తిరుపతి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఉమ్మడి మండలంలోని వెల్లంపల్లి గ్రామానికి చెందిన పుల్లూరి సమ్మయ్య రచయిత రచించిన పాట నేటి సమాజంలో జరుగుతున్న ఆన్లైన్ ప్రేమలు ఆత్మహత్యలు అక్రమ సంబంధాలపై కనువిప్పు కలిగించే విధంగా పాటను రూపొందించామని రచయిత పుల్లూరి సమ్మయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్, యూత్ అధ్యక్షులు అల్లం కొండ కుమార్ సీనియర్ నాయకులు



రత్నాకర్ రెడ్డి గడ్డం కొమురయ్య కిరణ్ జానపద గేయ రచయిత దాసరపు నరేష్ గాయకులు దాసరపు సదానందం కేతపాక రత్నాకర్ కొరి అశోక్ నార్లపురం రాజీరు తదితరులు పాల్గొన్నారు

# మానేరు చెక్ డ్యామ్ నాసిరకం ఉందా..? ఇసుక మాఫియా కుట్ర చేసిందా....?

**శంభునపల్లి చెక్ డాం కూల్చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**జమ్మికుంట, నవంబర్23(ప్రజాజ్యోతి):**

జమ్మికుంట మండలం శంభునపల్లి మానేరు వాగుపై నిర్మించిన చెక్ డ్యామ్ కాంట్రాక్టర్ నాసిరకం పనుల వల్ల కూలిందా? ఇసుక మాఫియా కూల్చి వేసిందా ? అనే విషయంపై నిజాలను నిగ్గు తేల్చాలని కరీంనగర్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన బీజేపీ నాయకులతో కలిసి చెక్ డ్యామ్ పరిశీలించారు.ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అట్టి వారిపై పిడి యాక్ట్ పెట్టాలన్నారు.. శంభునపల్లి - గుంపుల చెక్ డ్యామ్ ను గుర్తుతెలియని దుండగులు కూల్చిన నేపథ్యంలో గంగాడి కృష్ణారెడ్డి ఆదివారం స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి చెక్ డ్యాం ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంభునపల్లి – గుంపుల వాగుపై నిర్మించిన చెక్ డ్యాం ప్రారంభానికి ముందే కూల్చివేయడంతో ఆయకట్టు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. అసలు చెక్ డ్యాం కాంట్రాక్టర్ నాసిరకం పనుల వల్ల కూలిందా , లేకపోతే సంఘవిద్రోహులు కూల్చి వేశారా అనే విషయంపై సమగ్ర విచారణ , దర్యాప్తు చేపట్టాలన్నారు. కాంట్రాక్టర్ తప్పిదం వల్ల చెక్ డ్యామ్ కూలితే ఆ కాంట్రాక్టర్ను బ్లాక్ లిస్టులో పెట్టి , ఆయనపై పీడీ యాక్ట్ కింద కేసు డిమాండ్ చేశారు. ప్రధానంగా ఇసుక కోసం చెక్ డ్యాం బ్లాస్ట్ చేశారని ఆరోపణలు వినిపిస్తున్నందున ఇక్కడి ప్రాంతంలోని ఇసుక మాఫియా అరాచకాలపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. చెక్ డ్యాం కూల్చివేతతో ఇక్కడి ప్రాంతంలోని అనేక గ్రామాల వ్యవసాయం , పంటల భవిష్యత్తు ప్రమాదంలో పడిందన్నారు. చెక్ డ్యాం కూల్చివేతతో ఆయా ప్రాంతాలలో వేల ఎకరాలకు అవసరమైన సాగునీటిసరఫరా నిలిచిపోయిందని తెలిపారు. కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన మానేరు చెక్ డ్యాం ను కూల్చాల్సిన అవసరం ఎవరికుంది..? కూల్చాలనే ఆలోచన ఎందుకు వచ్చింది..? ఎవరికి ఈ ధైర్యం ఉంది ..? అనే అంశాలపై లోతుగా విచారణ జరపాల్సిన అవసరం ఉంద న్నారు. ఈ ఘటనపై నీటిపారుదల శాఖ, రెవెన్యూ, పోలీసు అధికారులు తక్షణం రంగంలోకి దిగి సమగ్ర దర్యాప్తు, విచారణ జరిపి దుండగులపై కఠిన చర్యలు చేపట్టి చెక్ డ్యామ్ ను పునర్నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి బిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, కొలకాని కొలకాని రాజు ,బత్తిని నరేష్, తూర్పాటి రాజు, రాముడి ఆదిరెడ్డి, రావుల సంపత్, మేడిపల్లి సంపత్, సమ్మిండ్ల విజేందర్, బచ్చు శివకుమార్, కొండల్ రెడ్డి, పొన్నగంటి రవికుమార్, రమణాకర్ రెడ్డి, సమ్మయ్య, హరీష్, సత్తయ్య, తిరుపతి, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, శ్రీకాంత్, విజయ్, ప్రభాకర్, పూర్ణ, తదితరులు పాల్గొన్నారు

# పాలకుర్తి లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ



**పాలకుర్తి నవంబర్ 23/ ప్రజా జ్యోతి**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ కానుకంగా మహిళ సంఘాల ఆధ్వర్యంలో ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ ఆదివారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యా లయంలో మహిళలకు చీరలను ఐకెపి ఎపిఎం పంపిణీ కార్య క్రమాన్ని నిర్వహించడం జరిగినది. అనంతరం వారు మాట్లా డుతూఇందిరా మహిళా శక్తి పేరు తో మహిళలకు నాణ్యమైన మంచి డిజైన్లతో చీరలను తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. మహిళలకు సంఘాలలో ఉన్న వారికి 18 సంవత్సరాల పైబడినవారికీ సంఘాలలో లేని వారికి కూడా చీరలు అందిస్తామని తెలిపారు. మూడు రోజులలో చీరల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కమ్మగాని నాగయ్య ట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులుఉ మామిండ్ల యాకయ్య, గాదపాక ఎల్లయ్య, బైరు భార్గవ్ , పస్నీరు వెంకన్న గాదపాక భాస్కర్, ఆకుల నాగరాజు, అంజురావు, కమ్మగాని కుమార్, ఐకెపి సిసి, వివో సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు, మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**చిట్యాల( ప్రజా జ్యోతి ) నవంబర్ 23,**



ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశానుసారం మండలంలోని జడల్ పేట,ఒడిదల,దూత్ పల్లి గ్రామాలలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి లు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తుందని దళారులను నమ్మి మోసపోవద్దని ఈ సందర్భంగా వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు

# డిసిసి నూతన అధ్యక్షునికి ఘన సన్మానం



**వరంగల్ సిటీ, నవంబర్ 23(ప్రజాజ్యోతి):**

వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన మొహమ్మద్ అయూబ్ నియమితుల య్యారు. ఈ సందర్భంగా ఆదివారం 42వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్ ఆధ్వర్యంలో ఆయూబ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. వరంగల్ తూర్పు నుండి కాంగ్రెస్ పార్టీ క్రియాశీల కార్యకర్తగా పార్టీ కోసం పనిచేసిన వ్యక్తిని గుర్తించి జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ కి మరియు రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కేడల జనార్ధన్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, డివిజన్ మాజీ డివిజన్ అధ్యక్షులు కర్ర కుమార్, డివిజన్ నాయకులు దామరకొండ కర్ణాకర్, కలకోట్ల రమేష్, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కానుగంటి పద్మావతి, బక్కి కల్పన, అంబటి రమ, వనం లావణ్య, నేరెళ్ల అరుణ, అడుప లలిత, చిట్ల హేమలత, కందగట్ల మమత, ఉప్పునూతల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# త్రైత సిద్ధాంతం పై అవగాహన అవసరం

### భగవద్గీత త్రైత సిద్ధాంత గ్రంథాలపై ప్రచారం చేస్తున్న హుజురాబాద్ కమిటీ సభ్యులు



**నడికూడ నవంబర్ 23 (ప్రజా జ్యోతి)**
హనుమకొండ జిల్లా నడికూడ మండలం నర్సక్కపల్లె గ్రామంలో త్రైత సిద్ధాంతం ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ త్రైత సిద్ధాంత జ్ఞాన గ్రంథాలను ప్రచార రథం ద్వారా ఆదివారం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కమిటీ అధ్యక్షులు రావుల తిరుపతి చారి మాట్లాడుతూ, ప్రజలు జ్ఞానమార్గంలో నడిచి ముక్తిని పొందాలనే ఉద్దేశంతో దైవ జ్ఞానం ప్రకారం కులాలు అహేతుకం అని మతాలు నిషేధం అని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి ఇందు జ్ఞాన వేదిక అధ్యక్షులు పేర్కొన్నారు. త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానమును తెలియజేస్తుందని ప్రతి ఒక్కరూ కర్మయోగము విశిష్టత త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలని ముఖ్య ఉద్దేశంతో భగవద్గీత ప్రచారం చేస్తున్నామని వారు పేర్కొన్నారు. మన శరీరంలో దేవుడు మూడు ఆత్మలుగా విభజించబడి ఉన్నాడని జీవాత్మ ఆత్మ పరమాత్మ ల గురించి తెలుసుకోవడమే త్రైత సిద్ధాంతం అని తెలిపారు. భగవద్గీతలో కర్మయోగం, బ్రహ్మయోగం, భక్తి యోగం, అనేవి దైవ ధర్మాలు అని వాటి ప్రకారం నడుచుకుంటే కర్మ నుండి బయటపడేసి మనిషికి ముక్తినిస్తాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు రావుల తిరుపతి చారి, సభ్యులు శ్రీరామోజు సతీష్ చారి, రమేష్ చారి, కుమారస్వామి, రామస్వామి, గోపికృష్ణ, వంశీకృష్ణ, శివ సాయి, రవీందర్, సంతోష్, నక్షత్ర, రాహుల్ చారి, అభిరామ్ చారి, జ్యోతి, సరిత, చంద్రమ్మ, రాధిక, శ్రీదేవి, ప్రియాంక, అద్వితీయ శకుంతల, జ్ఞాన ప్రచారంలో పాల్గొన్నారు.

## జఫర్ గడ్ మండలంలోని గ్రామాల వారీగా సర్పంచ్ రిజర్వేషన్

**ప్రజా జ్యోతి జఫర్ గడ్ నవంబర్ 23**
ఎస్సీ జనరల్ 1. తిమ్మాపూర్, 2. రఘునాథపల్లి 3. ఓబులాపూర్ ఎస్సీ ఉమెన్ 1. కొనయిచలం 2. సాగరం ఎస్టీ జనరల్ 1. దుర్గ నాయక్ తండ 2. లక్ష్మీ నాయక్ తండ ఎస్టి ఉమెన్ 1. అల్వార్ బండ తండా 2. రేగడి తండ బీసీ జనరల్ 1. షాపల్లి 2. జాఫర్గడ్ బీసీ ఉమెన్ 1. హిమ్మత్ నగర్ జనరల్ మహిళ 1. కూనూరు 2. తీగారం 3. తిమ్మంపేట 4. తమ్మడపల్లి జనరల్ 1. మగ్దూం తండా 2. తిడుగు 3. తమ్మడపల్లి 4. సూరారం 5. ఉప్పుగల్లు

## అక్రమంగా మట్టి తరలిస్తున్న జేసీబీ టిప్పర్ పట్టివేత



**నర్సంపేట/ఖానాపురంబీ నవంబర్ 23 (ప్రజా జ్యోతి)**
ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల్లో అక్రమంగా మట్టి తరలిస్తున్న జేసీబీ టిప్పర్ ను బీటు ఆఫీసర్ వెంకన్న పట్టుకున్నట్లు నర్సంపేట ఫారెస్ట్ రెంజర్ రవికిరణ్ తెలిపారు. అయన కథనం ప్రకారం...వరంగల్ జిల్లా ఖానాపురం మండలం వేపచెట్టుతండా గ్రామపంచాయతీ పరిదధిలోని రేవతండా శివారు ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల్లో శనివారం అర్ధరాత్రి అక్రమంగా మట్టి తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు బీటు ఆఫీసర్ సిబ్బంది వెళ్ళగా సంఘటన స్థలంలో మట్టి తోడుతున్న జేసిబీ ,టిప్పర్ కనిపించడంతో వాహానాలను స్వాధీనపర్చుకుని నర్సంపేట అటవీశాఖ కార్యాలయానికి తరలించడం జరిగిందన్నారు. అట్టి వాహానాలను సీజ్ విచారణ చేపట్టినట్లు రేంజర్ వివరించారు.

## 'ఇనుగాల'కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**ఆత్మకూరు, నవంబర్ 23 (ప్రజాజ్యోతి):**



ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన ఆత్మకూరు ముద్దు బిడ్డ కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా మండల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మకూర్ మాజీ సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో హనుమకొండలో ఇనుగాల ను మర్యాదపూర్వకంగా కలిసి హార్ధిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇనుగాల మాట్లాడుతూ.. పార్టీ కోసం పని చేసే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఏరుకొండ రవిందర్ మాట్లాడుతూ.. ఇనుగాల ఆధ్వర్యంలో పరకాల నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎంతో అభ్యున్నతి సాధించి, కార్యకర్తలకు అండగా నిలుస్తుందన్నారు. ఇనుగాలను కలిసిన వారిలో ఆత్మకూరు మండల ముఖ్య నాయకులు మాజీ ఎంపీపీ మార్క సుమలత రజినీకర్, మాజీ జెడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు, మాజీ సర్పంచ్ బూర రాజేందర్, మండల నాయకులు గఫూర్, శంకర్, బాబు తదితరులు ఇనుగాలను కలిసిన వారిలో ఉన్నారు.

## అమరజీవి చింతా రామనారాయణ ఆశయాల సాధనే నిజమైన నివాళి

### - కామ్రేడ్‌ను స్మరించిన సిపిఐ నాయకులు



**హసన్‌పర్తి,నవంబర్-23(ప్రజాజ్యోతి):**
సమాజంలో అసమానతలు, వివక్ష, దోపిడీ నిర్మూలన లక్ష్యంగా భారత కమ్యూనిస్టు పార్టీ వరంగల్ తాలూకాలో నిరంతర పోరాటాలు కొనసాగిస్తున్న తరుణంలో, ఆ ఉద్యమాల ప్రభావంతో 1980లో జయగిరి గ్రామానికి చెందిన చింతా రామనారాయణ సిపిఐలో చేరి క్రియాశీల నాయకుడిగా ఎదిగారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, సీనియర్ నాయకుడు మోతె లింగారెడ్డి పేర్కొన్నారు.జయగిరిలో గౌడ సంఘ కార్యకర్తగా, తరువాత సిపిఐ నాయకునిగా ఎదిగిన రామనారాయణ 1987 నుంచి 1994 వరకు గ్రామ సర్పంచ్‌గా ప్రజలకు నిస్వార్థ సేవలు అందించారని వారు స్మరించారు. ఆదివారం జయగిరి గ్రామంలో ఆయనకు ఎర్రగుడ్డ కప్పి, పూలమాలలు సమర్పించి పార్టీ తరపున ఘనంగా నివాళులర్పించారు. ఆరు దశాబ్దాల పాటు పార్టీ సిద్ధాంతాలకు అంకితభావంతో పనిచేసిన చింతా రామనారాయణ మరణం కమ్యూనిస్టు పార్టీకి, ఆయన కుటుంబానికి తీరనిలోటు అని నాయకులు విచారించారు. నిజాయితీ, నిబద్ధతకే ప్రతిరూపమైన అమరజీవి రామనారాయణ సేవలు చిరస్మరణీయమని పునరుద్ఘాటించారు.అంత్యక్రియల్లో సిపిఐ సీనియర్ నాయకులు రాజమౌళి, మెట్టు శ్యాంసుందర్ రెడ్డి, మండల కార్యదర్శి, జయగిరి శాఖ కార్యదర్శి గడ్డం చంద్రమౌళి, కుటుంబ సభ్యులు సీతారామనారాయణ కుమారులు స్వామి, మధు, సిహె??. తిరుపతి, కూతురు స్వరూప, భార్య శకుంతల, పల్లె కుమారస్వామి, కొంగంటి కుమారస్వామి, మోటపోతుల రాజు, తాళ్లపల్లి సాగర్, తాళ్లపల్లి చిరంజీవి, పూజ రాజయ్య, పిట్టల రవి, తాళ్లపల్లి సదానందం, యాటకాల కుమారస్వామి, మల్లేశం తదితర బంధుమిత్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## టేకుమట్ల మండలంలోని సర్పంచ్ రిజర్వేషన్లలో బీసీ లకు మొండిచేయి

### బీసీ జేఏసీ కన్వీనర్ నేరెళ్ల రామకృష్ణగౌడ్




**టేకుమట్ల నవంబర్ 23 ప్రజాజ్యోతి న్యూస్**
టేకుమట్ల మండలంలో ని సర్పంచ్ రిజర్వేషన్లలో బీసీ సమాజం పట్ల తీవ్రమైన అన్యాయం జరిగిందని బీసీ జేఏసీ కన్వీనర్ డాక్టర్ నేరెళ్ల రామకృష్ణగౌడ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.మండలంలోని 25 గ్రామ పంచాయతీలలో బీసీలకు 6 పంచాయతీ రిజర్వ్ చేయడం,ప్రభుత్వం బీసీ వర్గాల పట్ల చిన్న చూపు స్పష్టమైన మొండిచేయి అని ఆయన అన్నారు.గత 2018 ఎన్నికల్లో 9 పంచాయతీలు బీసీలకుకేటాయించగా, ఈసారిజీరోచూపించడం రోస్టర్ నియమాలకు,సామాజిక న్యాయానికి పూర్తిగా విరుద్ధమని చెప్పారు. అధికారులు రోస్టర్ ప్రకారం రిజర్వేషన్లు అమలుచేశామని పేర్కొన్నా,బీసీలకు 6 స్థానాలు ఇవ్వడం వెనుక ఉన్న పక్షపాతపూరిత నిర్ణయం ఏమిటో ప్రజలకు బహిరంగంగా తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్ కు బీసీ జేఏసీతో కలసి మెమోరాండంఅందజెస్తామని డాక్టర్ నేరెళ్ళ రామకృష్ణగౌడ్ తెలిపారు.టేకుమట్ల మండలంలో బీసీ జనాభా శాతం గత రిజర్వేషన్ ఆధారంగా కనీసం 9 నుండి 15 గ్రామపంచాయతీలు బీసీలకు రిజర్వ్ చేయాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. బీసీలహక్కు లనుకాలరాస్తూ తీసుకున్న ఈ నిర్ణయాన్ని బీసీ సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తోందని చెప్పారు.మండలంలోని బీసీ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, సంఘ నాయకులు ఈ రిజర్వేషన్లనువ్యతిరేకించాలన్నరూ. ఈ జాబితాను తక్షణమే సవరించి బీసీలకు న్యాయం చేయాలనీ ,లేనిపక్షంలో అధికార పార్టీ తగిన మూల్యంచెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలి

**- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి**

**హసన్‌పర్తి, నవంబర్ 23 (ప్రజాజ్యోతి):** ఇటీవలి భారీ వర్షాల వల్ల పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం ప్రకటించి న్యాయం చేయాలని హనుమకొండ జిల్లా సీపీఐ(ఎం) కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. హసన్‌పర్తి మండల కేంద్రంలో ఆదివారం సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం మంద సుచందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గాదె ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అకస్మాత్తుగా కురిసిన వర్షాలతో వడ్లు, పత్తి సహా అనేక పంటలు పూర్తిగా నాశనం కావడంతో రైతులు తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడినట్లు తెలిపారు.పంట నష్టం కేసులో రైతుల పరిస్థితి బాధాకరంగా మారినా ప్రభుత్వం మాత్రం స్పందించకపోవడం ఆక్షేపార్హమన్నారు. తడిసిపోయిన వడ్లు, చెడిపోయిన పత్తిని వెంటనే కొనుగోలు చేసి, రైతులకు సరైన నష్టపరిహారం ప్రకటించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. రైతు కుటుంబాలు జీవనోపాధి కోల్పోతున్న వేళ ప్రభుత్వ నిర్లక్ష్యం



మరింత ఆందోళన కలిగిస్తోందని ఆరోపించారు. సమస్య పరిష్కారంపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే రైతుల హక్కుల కోసం సీపీఐ(ఎం) తీవ్ర ఉద్యమాలకు సిద్ధమవుతుందని హెచ్చరించారు. పార్టీ ఎల్లప్పుడూ రైతుల పక్షాన నిలిచి పోరాడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో హసన్‌పర్తి మండల కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు, మండల కమిటీ సభ్యులు వేణు రజిత, పుల్ల అశోక్, వేలు సుమన్, నాంపల్లి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

**ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**




**భీమదేవరపల్లి : నవంబర్ 23 ,(ప్రజా జ్యోతి) :** రాష్ట్రంలోని మహిళల అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో ఆదివారం రోజున రైతు వేదిక లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పక్షాన 18 సంవత్సరాల పైన ఉన్న మహిళలందరికీ సారె చీరలను అందిస్తుందన్నారు. సిరిసిల్ల లో నాణ్యమైన చీరలను రాష్ట్ర ప్రభుత్వం తయారు చేయించిందన్నారు. మహిళలకు ఐక్యత కి చిహ్నంగా ఈ చీరలు ఉపయోగపడనుందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళలకు అనేక పథకాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ ప్లాంట్, ఆర్టీసీ బస్సులకు యజమానులవుతున్నారని తెలిపారు. మహిళలకు ఆర్థికంగా నిలదొక్కుకుంటారనే సంకల్పం తో ప్రభుత్వం ఈ కార్యక్రమాలు ప్రభుత్వం చేస్తుందన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలు ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. ఇటీవల ఎల్కతుర్తి లో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశామని, భీమదేవరపల్లి లో కూడా త్వరలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎంఎన్జే క్యాన్సర్ హాస్పిటల్ నుండి మండలంలో క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు,కరీంనగర్ లయన్స్ క్లబ్ నుండి కంటి పరీక్షలు నిర్వహిస్తామన్నారు. మహిళలు, వారి కుటుంబాలు ఆరోగ్యంగా ఉండాలనవనే స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశామని చెప్పారు. ప్రభుత్వం ఇంటింటికి చేసిన సర్వే లో ఉన్నత స్థాయిలో ఉన్న కుటుంబాలు ఆ స్థాయికి చేరుకోవడానికి గల కారణాలు చూస్తే ఆ ఇంట్లో ఉన్నత చదువులు చదివిన వారు ఉంటేనే ఆ ఇల్లు అభివృద్ధి చెందిందనే విషయం తేలిందన్నారు. మీరు తిన్నా తినకున్న మీ పిల్లలను మంచిగా చదివించాలని కోరారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం తరుపున అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. భీమదేవరపల్లి , ఎల్కతుర్తి సెరీ కల్చర్ హబ్ గా ఉండేది దానిని పట్టు కోల్పోకుండా మరింత అభివృధి చేసేలా కృషి చేస్తామన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, అప్పుడే ఆ ఇల్లు అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇందిరమ్మ ఉక్కు మహిళ అని, ఆమె కుటుంబాన్నే కాదు దేశాన్ని ఐక్యంగా నడిపిందని పేర్కొన్నారు. ఇందిరమ్మ స్ఫూర్తితో మనమంతా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.భీమదేవరపల్లి , ఎల్కతుర్తి మధ్య సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, పత్తి విక్రయించేందుకు వరంగల్ ఎనుమాముల మార్కెట్ కు వెళ్లకుండా ఇక్కడే కొనుగోలు కేంద్రాన్ని రైతులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. మహిళా సంఘాలు ఇంటింటికి వెళ్ళి బొట్టు పెట్టి సారె అందించాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆరోగ్యంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూలి మహిళల ఆర్థిక ప్రగతికి రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. జిల్లాలో సెరికల్చర్ యూనిట్లను మహిళా సమాఖ్యల ద్వారా ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. మహిళా సమాఖ్యలు వరి ధాన్యం కొనుగోలు మాత్రమే చేసేవారని, కానీ ఇప్పుడు మహిళలకు ప్రత్యేక గుర్తింపు రావాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత నాణ్యతతో చీరలను తయారు చేయించి అందిస్తుందన్నారు. 18 ఏళ్ల పైబడిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. మహిళలు భిన్న రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. జిల్లాలో మహిళల కోసం వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ మేన శ్రీను, స్థానిక తహసిల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఎల్కతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజీ , వైస్ చైర్మన్ ప్రవంతి, పలువురు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం ఇవ్వండి

**వికలాంగుల జాతీయ అధ్యక్షుడు తుడుం రాజేందర్**

**శాయంపేట నవంబర్ 23**



తెలంగాణ రాష్ట్రంలో 5 శాతం ఉన్న వికలాంగులకు ప్రస్తుత జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాతినిధ్యం కల్పించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్యక్షులు తుడుం రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని పత్తిపాక గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ జోరందుకున్నా తరుణంలో స్థానిక సంస్థల్లో వికలాంగులకు అవకాశం కల్పించాలని, వికలాంగులు అడుగుతున్నవి ప్రత్యేక రిజర్వేషన్లు కావని ప్రభుత్వంపై ఏలాంటి ఆర్థికభారం పడదని వికలాంగులకు ఈ ఎన్నికలలోనే ప్రాతినిధ్యం కల్పించేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటన చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే పలురాష్ట్రాలు చత్తీష్‌ఘడ్, రాజస్థాన్, తమిళనాడులో స్థానిక సంస్థల్లో వికలాంగులకు నామినేటెడ్ సభ్యులుగా ప్రాతినిధ్యం కల్పిస్తున్నారని తెలిపారు.జాతీయ కాంగ్రెసుపార్టీ సైతం మ్యానిఫెస్టోలో హామి ఇచ్చింనందున స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పిస్తే రాష్ట్ర ప్రభుత్వాన్ని రాహుల్‌గాంధీ సైతం అభినందిస్తారని తెలిపారు. ప్రభుత్వం వికలాంగుల పట్ల చాలా సానుకూలంగా ఉందని ప్రజాపాలన ప్రారంభమే వికలాంగులతో ముఖ్యమంత్రి మొదలుపెట్టారని ఇప్పటికే వారి దృష్టికి కూడా తీసుకెళ్లామని రాష్ట్ర మంత్రులందరి దృష్టికి స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలని విషయాన్ని తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. పార్టీపెద్దలు, రాష్ట్ర మంత్రులందరరూ సానుకూలంగా ఉన్నందన పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ లు వికలాంగుల కార్పోరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య ప్రత్యేక చొరవతీసుకుని కృషిచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దైనంపల్లి మల్లికార్జున్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లాసాని నర్సింగరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్తే యాదగిరి, వరంగల్ జిల్లా అధ్యక్షులు అద్దరాజు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు సుదమల్ల ప్రశాంత్ పాల్గొన్నారు.

# ప్రధాని మోడీకి పాలాభిషేకం



**పరకాల, నవంబర్ 23,(ప్రజా జ్యోతి)**

కేంద్ర ప్రభుత్వం నాలుగు కొత్త లేబర్ కోడ్‌లను నోటిపై చేసి వెంటనే అమల్లోకి తీసుకురావడాన్ని పురస్కరించుకుని బీజేపీ పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. పట్టణ శాఖ అధ్యక్షుడు గాజుల నిరంజన్ నేతృత్వంలో పరకాల బస్టాండ్ సర్కిల్ వద్ద ప్రధాన మంత్రి నరేంద్ర మోడి చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు జరిపారు.

**కేంద్ర కార్మిక శాఖ ప్రకటించిన కొత్త కోడ్‌లు**

వేతనాల కోడ్ 2019, పారిశ్రామిక సంబంధాల కోడ్ 2020, సామాజిక భద్రత కోడ్ 2020, వృత్తి భద్రత, ఆరోగ్యం, పని ప్రదేశ పరిస్థితుల కోడ్ 2020.ఈ కోడ్‌లు 29 పాత కార్మిక చట్టాలకు బదులుగా అమల్లోకి రానున్నాయని, ఇవి కార్మిక సంక్షేమం, పరిశ్రమల బలోపేతానికి దోహదం చేస్తాయని కేంద్ర మంత్రి మాన్‌సుఖ్ మాండవీయా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు దగ్గు విజేందర్ రావు, చందుపట్ల రాజేందర్ రెడ్డి, సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, బెజ్జంకి పూర్ణ చారి, మార్తా రాజభద్రయ్యతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.